విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 24, నవంబరు 2024 — 8 పేజీలు

నామినేటెడ్ పదవులకు పోటా పోటీ

బద్వేల్ కూటమి నేతలు పైరవీలు- మార్కెట్ కమిటీ, నీటి సంఘాలకు డిమాండ్

విశాలాంధ్ర- అట్లూరు: నామినేటడ్ పోస్టుల కోసం బద్వేల్ నియోజకవర్గంలో కూటమి పార్టీల నేతలు పోటీ పడుతున్నారు. జిల్లాస్థాయి పదవులకు తనును పరిశీలించాలని పట్టుబడుతున్నారు. గత ఎన్నికల్లో కూటమి అభ్యర్థి కోసం పార్టీ కోసం కృషి చేసిన అనేకమంది నామినేటడ్ పోస్టులు కట్టబెట్టాలని ఒత్తిడి తీసుకొస్తున్నారు. దీంతో బద్వేల్ నియోజకవర్గం లో హాట్ టాపిక్ గా మారింది. తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలు, జన సైనికులు ,బిజెపికి చెందిన వారు నియోజకవర్గ ఇన్చార్జి వద్ద పైరవీలు చేస్తున్నారు. సిఫార్సు లేఖల కోసం పట్టు బడుతున్నారు. అవసరమైతే అమరావతికి వెళ్లి అధికారుల తో చెప్పించుకునే పనిలో పడ్డారు. వ్యవసాయ ఆధారిత మైన బద్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్, నీటి సంఘం కమిటీ చైర్మన్ పదవులను ఎక్కువ మంది -3లో

గ్రామపంచాయతీల పన్ను పన్నేతర డేటా కోసం

వెబ్‌పోర్టల్ ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర- రాయచోటి: జిల్లాలోని గ్రామ పంచాయతీల పన్ను, పన్నేతర డేటా కొరకు వెబ్ పోర్టల్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోర్టల్ ద్వారా పంచాయతీల డేటా ప్రజలకు అందు బాటులో తీసుకు రానున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన వెబ్ అప్లికేషన్ (స్వర్ణ పంచాయతీస్. ఎపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్) ద్వారా అన్ని గ్రామ పంచాయతీల పన్ను, పన్నేతర అసెస్‌మెంట్‌ల డేటాను పొందు పరిచే కార్యక్రమాన్ని ప్రారంభించామని, ఈనెల 30 లోపు 100 శాతం డేటా ఎంట్రీ జరిగేలా చూసుకోవాలని గ్రామ పంచాయ తీ పంచాయతీ కార్యదర్శులకు సూచనలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు అన్నమయ్య -5లో

తప్పిన పింఛన్ కష్టాలు...!

- వలస కూలీలు, వ్యాధిగ్రస్తులకు ఊరట
- మూడు నెలలకోసారి తీసుకునేలా వెసులుబాటు



విశాలాంధ్ర-యర్రగుంట్ల : వివిధ కారణాల తో ప్రతి నెలా కొందరు లబ్దిదారులు ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందుకోలేక పోతున్నారు. ఇలాంటి వారితో పాటు పింఛన్ దారులందరికీ కూటమి ప్రభుత్వం తీపికబురు అందించింది. వరుసగా రెండు నెలలు తీసుకోకపోయినా మూడోనెలతో కలిపి మొత్తం తీసుకునేలా వెసులుబాటు కల్పించింది. కూటమి ప్రభుత్వం ఏర్పడగానే పింఛన్ మొత్తాన్ని రూ.3వేల నుంచి రూ.4వేలకు పెంచింది. ఏప్రిల్ నుంచి జూన్ వరకు కలిపి జులైలో లబ్దిదారులకు రూ.7వేలు అందించింది. విభిన్న ప్రతిభావంతులకు రూ.6 వేలు, వ్యాధిగ్రస్తులకు తీవ్రత మేరకు రూ.10వేలు, రూ.15వేలు అందజేస్తోంది. ఎన్నిక ల్లో హామీ ఇవ్వకున్నా వలస కూలీల కష్టాలను గుర్తిం చిన ప్రభుత్వం మూడు నెలలకు ఒకసారి లబ్ది పొంద డానికి అవకాశం కల్పించింది. 2019లో ఏర్పడిన వైకాపా ప్రభుత్వం మూడునెలలకోసారి పింఛన్ పొందే విధానాన్ని రద్దు చేసింది. జీవనోపాధి నిమిత్తం ఇతర ప్రాంతాల కు వెళ్లినవారు, చికిత్స కోసం ఆసుపత్రులకు వెళ్లిన లబ్దిదారులు ఆ నెలలో సొమ్ము వదులుకో వాల్సి వచ్చేది. దీన్ని కూటమి ప్రభుత్వం పునరుద్దరిస్తూ మార్గదర్శకాలు జారీ చేసింది. తక్షణం వీటిని అమలు చేయాలని అధికారులను ఆదేశించింది. ఎర్రగుంట్ల అర్బన్, రూరల్ ప్రాంతాల్లో వివిధ రకాల పింఛన్లు 9215 మంది పొందుతున్నారు.

మార్గదర్శకాలు ఇలా: ఇటీవల మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి సూచన మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ -5లో

కార్యకర్తలే పార్టీకి..

పట్టుకొమ్మలు

- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం
- సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే మొదటి స్థానం
- తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కృషి అభినందనీయం

రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం

విశాలాంధ్ర -రాజంపేట: కార్యకర్తల కృషితోనే రాజంపేట నియోజకవర్గం సభ్యత్వాలలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం అన్నారు. శనివారం రాజంపేట నియోజకవర్గంలో సభ్యత్వాలు 85 వేలు దాటిన సందర్భంగా అసెంబ్లీ కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. కేకు కోసి ఒకరికొకరు తినిపించుకొని కార్యకర్తలు సుగవాసి బాలసుబ్రహ్మణ్యం ను శాలువా, గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుగవాసి మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి సభ్యత్వాలతో తెలుగుదేశం పార్టీ దేశంలోనే అగ్రగామిగా నిలవనుందని, -2లో

పేదల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత

ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: ఎన్డీయే ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అన్నారు. పులివెందుల నియోజకవర్గంలో 6 మందికి రూ.11.15 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు శనివారం ఆయన స్వగృహంలో ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలతో పాటు వైద్యరంగానికి కూడా ఎన్డీయే ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం పరిధిలోకి రాని వైద్య సేవలు పొందిన పేదలకు అండగా నిలిచేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. పేదల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శని వారం సాయంత్రం పులివెందులలోని ఎమ్మెల్సీ స్వగృ హం నందు నియోజవర్గంలోని పలు గ్రామాలు చెందిన 6 గురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.11,15,847/- సహాయం చెక్కులను అందజేశారు. కాంబల్లి గ్రామానికి చెందిన ఇసుకపల్లి వర్షిని రెడ్డికి రూ.8,34,000లు, బూచుపల్లి గ్రామా నికి చెందిన మార్తల లక్ష్మీదేవికి లక్ష రూపాయ లు, అగదూరు గ్రామానికి చెందిన సారెడ్డి గంగిరెడ్డికి రూ,62,038లు, సుంకేసుల గ్రామానికి చెందిన క్రిష్టిపాటి శ్వేతాకు రూ.60వేలు, ఉలిమెళ్ళ గ్రామానికి చెందిన కుంచపు వెంకట శివకు రూ.52, 809లు మిద్దె రాధాకు రూ.7వేలు ఆర్థిక సహాయం మంజూరు కాగా లబ్ధిదారులకు శాసన మండలి సభ్యులు రామగోపాల్ రెడ్డి చెక్కులను అందచేశారు.

ఎర్రచందనం తోట దెబ్బ తినకుండా

ప్రొటెక్షన్ వాల్ ఏర్పాటుపై పరిశీలన

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండల కేంద్రం లోని వేంకటేశ్వరపురం ఎస్టీ కాలనీ ఎదురుగా ఉన్న ఎర్రచందనం తోట దెబ్బ తినకుండా ప్రొటెక్షన్ వాల్ ఏర్పాటుపై శనివారం తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు, ఇరిగేషన్ సబ్ డివిజన్ డిఇఇ వినోద్ కుమార్ ఎర్రచందన తోట వద్ద,గుంజనను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ వరదల సమయంలో ఎర్రచందన తోట కోతకు గురి కావడమే కాకుండా విలువైన ఎర్రచందనం చెట్లు వరదల్లో కొట్టుకుపోతున్నాయన్నారు. దీంతో ప్రభుత్వా నికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎర్రచందన పార్కు కు కూడా వరద ప్రమాదం ఏర్పడుతుందన్నారు. గతంలో కురసిన భారీ వరదలకు నరసరాంపేటలో పేదల ఇండ్లు దెబ్బ తిన్నాయన్నారు. నరసరాంపేటకు, శాంతినగర్ కు,ఆంజనేయ గుడివీది కి,ఉంగరాలనగర్ కు,గాండ్ల వీది కి,ధర్మాపురం కు వరద ముప్పు రాక ముందే సంబంధిత అదికారులు అప్రమత్తం కావాల న్నారు. ప్రొటెక్షన్ వాల్ సమస్యను డిప్యూటీ ముఖ్యమంత్రి అటవీశాఖ మంత్రి కొణెదల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుపోయి వివరించామన్నారు. సానుకూలంగా స్పందించి ప్రొటెక్షన్ వాల్ నిర్మాణా నికి సంబందిత అధికారులతో ఎస్టిమేషన్ వేయిం చాలని ఆదేశించార న్నారు. త్వరగా ఎస్టిమేషన్ వేయిం చాలని బత్యాల ఇరిగేషన్ సబ్ డివిజన్ డిఇఇ వినోద్ కుమార్ ను ఆదేశించారు. కోడూరు మేజర్ గ్రామ పంచాయితీ మాజీ ఉప సర్పంచ్ నార్జాల హేమరాజ్, అదికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవిభవ్ జ్ఞాపకార్థం...

విద్యార్థులకు విద్యా సామాగ్రి వితరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్వర్గీయ శ్రీ విభవ్ జ్ఞాపకార్థం తల్లిదండ్రులు సురేష్, స్వాతి పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేశారు. స్థానిక మెయిన్ పాఠశాలలో వారు ఇక్కడి విద్యార్థులకు అవసరమైన నోటుపుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు వంటి సామాగ్రిని మండల విద్యాశాఖాధికారి రామాంజనేయరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సుబ్బిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సర్వేశ్వరి, ఉపాధ్యాయు లు రమణారెడ్డి, సుధారాణి పాల్గొన్నారు. కాగా ఆరు సంవత్సరాలుగా విద్యార్థులకు విద్యా సామాగ్రిని వితరణ చేస్తున్న స్వర్గీయ శ్రీ విభవ్ తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

బ్రహ్మంగారి కళ్యాణ మహోత్సవానికి శాశ్వత విరాళాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో జరిగే కళ్యాణ మహోత్సవానికి శాశ్వత కళ్యాణ మహోత్సవం కొరకు భక్తులు విరాళాలలో భాగంగా హైదరాబాద్ వాస్తవులు, భక్తులు మాణిక్ రాము వారి ధర్మపత్ని, సరిత స్వాముల వారికి మాఘ శుద్ధ ద్వాదశి నాడు ఆలయంలో జరిగే శాశ్విత కళ్యాణ మహోత్సవానికి రూ.100116లు ఆలయ మఠం యాజమాన్యానికి అందజేశారు. అందజేసిన భక్తునికి ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆదేశాల మేరకు సిబ్బంది వారితో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం పూలమాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా సిబ్బం ది ద్వారా అభినందించారు. ఎవరైనా దాతలు ముందుకొచ్చి ఆలయ అభివృద్ధికి శాశ్వత కళ్యాణ మహోత్సవానికి సహకరించవచ్చని వారికి వారి కుటుంబానికి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పంట చుట్టూ కరెంటు వేస్తే నేరం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని గ్రామీణ ప్రాంత రైతులకు విద్యుత్ అధికారులు హెచ్చ రికలు చేశారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న రైతులు పంటలకు నష్టం జరగ కుండా పందుల కొరకు పంట చుట్టూ విద్యుత్ కరెంటు తీగలను తగిలించ డం నేరమని రైతులు తగిలించే తీగల వల్ల విద్యుత్తుకు అంతరాయం కలుగుతుందని మెయిన్స్ తీగలు ట్రిప్ అవడం ప్రజలకు ఇబ్బందులు కలుగుతుందని ప్రమాదవశాత్తు బర్రెలు, రైతులు కూడా విద్యుత్ తీగలు తగిలి ప్రమాదాలకు గురి కావచ్చన్నారు. పంట చుట్టూ విద్యుత్ తీగలను తగిలిస్తే చట్టరీత్యాంగా నేరమని ఎవరైనా విద్యుత్ తీగలు పంట పొలాలకు తగిలిస్తే తమ దృష్టికి వస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఐదు సంవత్సరాలు జైలు శిక్ష ఉంటుందని రైతులు ఎవరైనా విద్యుత్ తీగలను తగిలించవద్దని విద్యుత్ శాఖ అధికారులు సూచనలను తప్పనిసరిగా పాటించాల న్నారు. ఎవరైనా అధికారులు సూచనలను వ్యతిరేకించిన వారిపై చర్యలు ఉంటాయని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

అయ్యప్ప మాలదారులకు ఉచిత మెడికల్ కిట్లు

విశాలాంధ్ర-గాలివీడు: శబరిమలకు వెళ్లే అయ్యప్ప స్వామి మాలదారులకు ఉచితంగా మెడికల్ కిట్లు అందజేయనున్నట్లు అమీన్ మెడికల్స్ వారు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఏటా శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులకు మెడికల్ కిట్లను అందజేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అదే విధంగా ఈ ఏడు కూడా మెడికల్ కిట్లు కావాల్సిన మాలదారులు గురుస్వామి ఆధ్వర్యంలో గ్రూపుగా వచ్చి తమను సంప్రదిస్తే వారికి సరిపడా మందులను ఉచితంగా అందివ్వడం జరుగుతుందన్నారు. మెడికల్ కిట్లు అవసరమైన వారు 9440853785 సెల్ నంబర్ లో చారవాణి ద్వారా సంప్రదించాలని సూచించారు.

ప్రభుత్వ భూములు పరిరక్షణకు పటిష్ట చర్యలు

బద్వేల్ ఆర్.డి.ఓ చంద్రమోహన్

విశాలాంధ్ర - బద్వేలు : స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో శనివారం మునిసిపల్ కమీషనర్ , బద్వేల్ ,గోపవరం తహ సీల్దార్లు,రెవెన్యూ సిబ్బంది, పురపాలక సంఘంలోని సెక్రటరీలతో ఆర్.డి.ఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని సమావేశంలో తెలిపారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవ్వడం లో సిబ్బంది పాత్ర వున్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు. బద్వేల్ డివిజనల్ పరిధిలో కుంటలు,చెరువులు, పోరం బోకు భూములు,వంక పోరంబోకు భూములు, హౌసింగ్ లేఔట్ లాలోని ఓపెన్ స్పేస్ లు ప్రజా ప్రయోజనాల కోసం నిల్వ ఉంచిన స్థలం ఎవరైనా ఆక్రమిస్తే చట్టపర మైన చర్యలు తీసుకుంటా మన్నారు. బద్వేల్ డివిజన్ లో రోడ్డుకు అడ్డంగా నిర్మాణాలు, రోడ్డు మాధ్యంలో బంకులు, తాత్కాలిక నిర్మాణాలు ,స్లెప్స్, డ్రైనేజ్ లను ఆక్రమించడం, ముందుకు రేకులు వేసు కోవడం వంటివి చేపట్టరాద న్నారు. అట్లు చేపడితే చర్యలు తీసుకుంటా మన్నారు.ఈ సమావేశంలో బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్ర మోహన్ తో పాటు,బద్వేల్ మునిసిపల్ కమీషనర్ నరసింహరెడ్డి, బద్వేల్ తహశీల్దార్ ఉదయ్ భాస్కర్ రాజు,గోపవరం తహశీల్దార్ త్రిభువన్ రెడ్డి, రెవిన్యూ సిబ్బంది,పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

సన్మార్గం వైపు నడిపించేందుకే అయ్యప్ప దీక్ష

విశాలాంధ్ర-గాలివీడు: కఠిన నియమ నిష్టల తో సన్మార్గం వైపు నడిపించేందుకే అయ్యప్ప స్వామి మండల దీక్షలు చేపట్టడం జరుగు తుందని గురుస్వామి రామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి గోపనపల్లె మార్గంలోని సబ్ స్టేషన్ వద్ద జ్యువెలరీ దుకాణదారుడు రామాంజులు ఏర్పాటు చేసిన పడిపూజలో అయ్యప్ప స్వామి మాలదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు. విద్యుత్ కాంతుల మధ్య అరటి బోదెలతో సర్వాంగ సుందరంగా అలంకరిం చిన అంబలం పూజలో ఆ అయ్యప్ప స్వామి నామస్మరణ తో మార్మోగింది. 18 మెట్లకు ప్రత్యేక పూజలు, పదు నెట్టాంబడి, ప్రత్యేక అర్చనలు, పంచా మృతాలతో ఆ హరిహరసు తునికి అభిషేకాలు నిర్వహించారు. ఈకార్యక్ర మంలో దాదాపు 300 మంది మాలదారులకు పలు రకాల వంటకాలతో భిక్షను ఏర్పాటు చేశారు.

రామగోపాల్‌రెడ్డిని అభినందించిన హాస్టల్ అధికారులు

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్‌రెడ్డిని సాంఘిక సంక్షేమ వసతి గృహ అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా వసతి గృహ అధికారులు మాట్లాడుతూ హాస్టళ్ల బాగోగుల గురించి ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి శాసన మండలిలో సభ దృష్టికి తీసుకెళ్లారన్నారు. ఇందుకు స్పందిం చిన మంత్రి డోలా బాల వీరాంజనేయులు హాస్టళ్ల మరమ్మతులకు కోటి రూపాయలు కేటాయించడం తమకెంతో సంతోషాన్నిచ్చిం దన్నారు. రామగోపాల్‌రెడ్డి హాస్టళ్ల అభివృద్ధి విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవడం శుభపరిణామన్నారు. ఈ క్రమంలో తామందరం కలిసి రామగోపాల్ రెడ్డిని ఘనంగా సత్కరించామన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ సహాయాధికారి రామాంజనేయులు, వసతి గృహ అధికారులు ప్రసాద్, గణేష్‌బాబు, వెంకటరవీంద్ర, ప్రభాకర్, విక్టర్, సుజాత పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో శనివా రం పేదలకు నిత్యావసరాలను పంపిణీ చేశారు. భగవాన్ సత్యసాయి బాబా 99వ జయంతిని పురస్కరించుకుని సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ప్రతి యేటా సాయి బాబా జయంతి రోజున సామాజిక బాధ్యతగా సహాయ సహకారాలను అందిస్తున్నట్లు సేవా సమితి సభ్యులు వెల్లడించారు. కార్యక్రమంలో సేవా సమితి, స్నేహిత అమృతహస్తం సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లె పంచాయతీ పరిధిలోని రాజీవ్‌నగర్ కాలనీలో గల మదర్‌థెరిసా ఆశ్రమంలో వృద్ధు లకు శనివారం పండ్లు పంపిణీ చేశారు. ఎన్‌సిసి దినోత్సవం పురస్కరించుకుని సీటీవో మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ఎన్‌సిసి విద్యార్థులు ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి వాతావరణ పరిస్థితులపై ఆరా తీశారు. అలాగే వృద్ధుల ఆరోగ్య క్షేమ సమాచారాన్ని తెలుసుకున్నారు. అనంతరం వారికి పండ్లు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు గోపాల్ నాయక్, ఆశ్రమ నిర్వాహకుడు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

కూటమి నాయకుల సంబరాలు

విశాలాంధ్ర -సుండుపల్లె: మహారాష్ట్రలో ఎన్డీఏ కూటమి అత్యధిక మెజారిటీతో మహారాష్ట్ర ప్రజలు గెలిపించడం హర్షనీయం.ఎన్డీఏ కూటమి వరుసగా మహారాష్ట్ర లో మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడం పై చుండుపల్లె మండల బిజెపి శాఖ హర్షం వ్యక్తం చేస్తూ బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమం కు రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ స్వామి,మండల అధ్యక్షుడు నాగరాజ, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాచ రాయుడు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సుబ్బరాజు ఉపాధ్యక్షుడు రెడ్డయ్య ఆచారి, సీనియర్ నాయకులు గోపాలరాజు సత్యం, సీనయ్యసెట్టి మరియు టిడిపి నాయకులు తెలుగు యువత మండల అధ్యక్షుడు సురేష్ నాయుడు, టౌన్ టిడిపి అధ్యక్షుడు సుబ్బరామ్ జనసేన నాయకురాలు రెడ్డి రాణి, రామా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలను తనిఖీ చేసిన పంచాయతీ అధికారి

విశాలాంధ్ర - వీరబల్లి : వీరబల్లి మండలం లోని ఈరోజు ఉదయం 10.00గంటలకు మట్లి గ్రామ సచివాలయం మరియు వీరబల్లి గ్రామ సచివాలయం ను జిల్లా పంచాయతీ అధికారి బాలకృష్ణ రెడ్డి తనిఖీ చేయడమైనది. ఈ తనిఖీ లో స్వర్ణగ్రామపంచాయతీ హౌస్ హోల్డ్ మాపింగ్ గురించి ఎన్ని చేశారు? ఎన్ని పెండింగ్ వున్నవని పరిశీలించడమైనది. దాదాపు 100 శాతానికి గాను కేవలం 10 శాతం మాత్రమే జరిగినదని తెలిపియున్నారు. కావున ఈ విషయం చాలా సీరియస్ గా పరిగణించి ఈ నెల 30 వ తేది లోపల డేటా పూర్తి చేయవలెను. కావున వీరబల్లి మండలం రోజుకు 1000 చొప్పున పూర్తి చేయవలెను. కావున ఒక్కొక్క గ్రామపంచాయతీ రోజుకి 100 కి తక్కువ కాకుండా పూర్తి చేయవలెను. ఆ విధంగా చేయని పంచాయతీ లను తనిఖీ చేసి వారి పై చర్యలు తీసుకొనబడును. ఈ తనిఖీ నందు కె. రామచంద్రా రెడ్డి మరియు వీరబల్లి పంచాయతీ కార్యదర్శి కె వరప్రసాద్ రావు మరియు డిజిటల్ అసిస్టెంట్ లు, కంప్యూటర్ ఆపరేటర్ లు పాల్గొనడమైనది.

అక్రమ నిర్మాణాలు తొలగించాలి

విశాలాంధ్ర - బద్వేలు : పట్టణంలోని సిద్దవటం రోడ్డును మున్సిపాలిటీ కమిషనర్ వివి నరసింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూరోడ్డు మీదకు అక్రమ నిర్మాణాలు చేపట్టడం ద్వారా ట్రాఫిక్ కి అంతరాయం కలిగి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.అక్రమ నిర్మాణాలు తక్షణమే తొలగించి రోడ్డు మీదకు అక్రమ నిర్మాణాలు చేపట్టడం ద్వారా ట్రాఫిక్ కి అంతరాయం కలిగి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.అక్రమ నిర్మాణాలు తక్షణమే తొలగించాలనీ కోరారు ఈ రోజు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ పోలీసు సిబ్బంది ద్వారా కొన్ని తొలగించామని మిగిలిన వారు కూడా స్వచ్ఛందంగా తొలగించాలన్నారు లేనియెడల మేమే తొలగిస్తామన్నారు రోడ్డుకు అడ్డంగా నిర్మాణాలు ,స్లెప్స్,డ్రైనేజ్ లను ఆక్రమించడం,ముందుకు రేకులు వేసుకోవడం వంటి చేపట్టరాదన్నారు. అట్లు చేపడితే చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో కమీషనర్ వి.వి.నరసింహ రెడ్డితో పాటు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్ కుమార్ పోలీసు సిబ్బంది మరియు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - సుండుపల్లి: మండల పరిధిలోని మంచిరెడ్డి గారిపల్లె పంచాయతీ లోని ఆరోగ్యపుర ములో వెలిసివున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయములో స్వామివారికి అభిషేకం పూల అలంకరణ అనంతరం పూజ అనంతరం స్వామి వారికి నైవేద్యం సమర్పించడం జరిగినది వచ్చిన భక్తులకి తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగినది శని వారం స్వామివారికి అభిషేకం పూల అలం కరణ చేయించిన వారు కెవి పల్లె మండలం జిల్లెల్లమంద, రాగలోళ్లపల్లి కొత్తబిడికి చెందిన ఎం. నాగరాజమ్మ చంద్రనాయక్ కుటుంబ సభ్యులు చేయించారు.

రుణాలతో జీవనోపాది కల్పించుకోవాలి

విశాలాంధ్ర - వీరబల్లి : గ్రూపులోని సభ్యులు ఋణాలతో జీవనోపాదులు ఏర్పాటు చేసుకోవాలని వెలుగు ఏపి యం ఖాదర్ వలి అన్నారు. సె నివారం స్థానిక వెలుగు కార్యాలయం లో జరిగిన మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘాల ద్వారా పొందే ఋణాలతో ఆదాయం వచ్చే కార్యక్రమాలపై పెట్టుబడులు పెట్టాలన్నారు. విమెన్ లెడ్ ఎంటర్ప్రైజెస్ కింద బ్యాంక్ ల ద్వారా 1 నుండి 5 లక్షల వరకు సబ్సిడీ రుణాలు ఇప్పిస్తున్నామని చెప్పారు. మండలంలోని గ్రామ సమాఖ్యల సమావేశాలు సక్రమంగా జరిగేటట్లు చూడాలని సిబ్బందిని కోరారు. రేపటి నుండి ఒక నెల రోజుల పాటు పరిశుభ్రతపై జరిగే కార్యక్రమాలలో సంఘ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీదేవి, కార్యదర్శి లావణ్య, కోశాధికారి గులాబ్ జాన్, సీసీలు కృష్ణయ్య, నాగేంద్ర, సుధాకర్, గంగాధర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

దక్షిణ భారత దేశ ఆర్ట్ క్యాంపు మెంటార్‌గా డా.కోట మృత్యుంజయ రావు ఎంపిక

విశాలాంధ్ర-కడప వైవీయూ : ముంబైలోని ప్రతిష్ఠాత్మకమైన కోకుయో క్యామ్లిన్ ఆర్ట్ ఫౌండే షన్ నిర్వహిస్తున్న దక్షిణ భారతదేశ పెయిం టింగ్ క్యాంపునకు రెండు తెలుగు రాష్ట్రాల తరపున మెంటార్‌గా వైవియు లలిత కళ విభాగం అధిపతి డా. మృత్యుంజ య రావు ఎంపికయ్యారు. ఈ మేరకు కామ్లిన్ ఫౌండేషన్ నుంచి ఆయనకు ఉత్తర్వులు అందాయి. ఈ నెల 25 నుంచి 30 తేదీ వరకు కర్ణాటక రాష్ట్రం లో హంపి లో ఉన్న హంపి యూనివర్సిటీ క్యాంపస్ లో ఈ క్యాంపు జరగనున్నది. దక్షిణ భారత దేశంలోని ఉన్న అన్ని ఫైన్ ఆర్ట్స్ కాలేజీ ల నుండి ఎంపిక చేయబడిన దాదాపు 80 మంది యువ చిత్రకారులు పాల్గొంటున్నా రు. ఈ కార్య క్రమం లో మృత్యుంజయ రావు మెంటార్ గా వ్యవహరిస్తారు. ప్రతిభ కొల మానంగా ఎంపికైన విద్యార్థుల ను విజయ నగర చిత్ర, భావన నిర్మాణాల శైలి ని చిత్రించడం లో మార్గ నిర్దేశనం చేయనున్నారు. కాగా వై.వి.యు లలిత కళా విభాగం కి చెందిన బి ఎఫ్ ఏ నాల్గవ సంవత్సరం. విద్యార్థి డి. ముత్యం ఈ వర్క్ షాప్ కి ఎంపిక అయ్యాడు. ఈ 80 మంది చిత్రించిన చిత్రాలను ముంబై జహంగీర్ ఆర్ట్ గ్యాలరీ లో ప్రదర్శన చేస్తారు. అమ్ముడు పోయిన చిత్రాల నగదు ను ఆయా యువ చిత్రకారు కు క్యామ్లిన్ ఫౌండేషన్ వారు అందజేస్తారు. కాగా డాక్టర్ మృత్యుంజయ రావు ఎంపిక పట్ల యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. కృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పుత్త పద్మ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. రఘునాథ రెడ్డి, డీన్ ఆచార్య కంకణాల గంగయ్య, ప్రజా సంబంధాల విభాగం సంచాలకులు డాక్టర్ సి సరిత, సిబ్బంది అభినందించారు.

...పోటాపోటీ

(మొదటి పేజీ తరువాయి) ఆశిస్తున్నారు. వీటికి పెద్ద డిమాండ్ ఏర్పడింది. దీంతో ఈ పోస్టులు ఎవరికి ఇవ్వాలనే విషయమై నియోజకవర్గం ఇంచార్జ్ మల్ల గుల్లాలు పడుతున్నారు. బద్వేల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉంది. కానీ జనసేన, బీజేపీ రెండు పార్టీల వారు పదవులు ఆశిస్తున్నారు.

టన్నేజీ రవాణాతో రోడ్లు ధ్వంసం

-చర్యలు తీసుకోవాలని అధికారులకు వినతి
- స్పందించకుంటే ప్రభుత్వానికి ఫిర్యాదు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని హనుమనగుత్తి గ్రామ పంచాయతీ పరిధిలో రహదారి గుంతలమయంగా మారి అధ్వాన్నంగా తయారు కావడానికి అధిక టన్నేజీతో వెళుతున్న టిప్పర్లే కారణమని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి ఆర్టీపీపీ నుండి టిప్పర్లు ఫ్లయాష్ బూడిదను అధిక టన్నేజీతో హనుమనగుత్తి గ్రామపంచాయతీ పరిధిలోని బిస్మిల్లాబాద్ గ్రామం మీదుగా ఆరు వరుసల జాతీయ రహదారి నిర్మాణం పనులకు సరఫరా చేస్తున్నారు. దీంతో ప్రధాన రహదారిలోని కాజ్‌వేలు దెబ్బతింటున్న దృశ్యం కనిపిస్తుంది. ముఖ్యంగా అధిక టన్నేజీ ఇందుకు కారణమని స్థానికులు గుర్తుచేస్తున్నారు. నిన్నటి మొన్నటి వరకు అడపాదడపా సంచరించే వాహనాలు తప్ప పెద్దగా ట్రాఫిక్ లేని తమ గ్రామాల మీదుగా నిరంతరం పదుల సంఖ్యలో టిప్పర్లు జాతీయ రహదారి నిర్మాణానికి అధిక టన్నేజీతో వెళుతున్న కారణంగా తాము అనేక ఇబ్బందుల కు గురికావాల్సి వస్తోందని వారు వాపోతున్నా రు. ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారు లు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదా లకు గురవుతూ గాయాలపాలవుతున్న ఘటనలు కూడా చోటుచేసు కుంటున్నాయి. సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి అధిక టన్నేజీ రవాణాను అరికట్ట డం ద్వారా రోడ్లను పరిరక్షించా లని వారు వినతి చేస్తు న్నారు. అధికారులు స్పందించని పక్షంలో ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లాల్సి వస్తుందని వారు హెచ్చరిస్తున్నారు.

చేతుల శుభ్రతపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల (అహోబిలాపురం)లో శనివారం చేతుల శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సార్డ్ (సోషల్ యాక్టివిటీస్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ) గ్రామాలయ సంయుక్త ఆధ్వర్యంలో " డెటాల్ బనేగా స్వస్థ్ ఇండియా" ప్రాజెక్ట్‌లో భాగంగా పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులకు హ్యాండ్ వాష్ మీద చిత్రలేఖనం పోటీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ ప్రతీ రోజూ భోజనానికి ముందు, టాయిలెట్ కి తర్వాత సబ్బుతో చేతులు కాళ్ళు శుభ్రం చేసుకోవాలి. చేతులు శుభ్ర పరచే ఏడు రకాల విధానాలు తెలియజేశారు. చిత్రలేఖనంలో గెలుపొందిన విజేతల కు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి బి ఎస్ ఐ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ విష్ణు వర్ధన్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు మొమ్మెల రాజు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజ కవర్గం చక్రాయపేట మండలం మారెళ్ల మడక పంచాయతీ పరిధిలో వెలసిన గండిక్షేత్రంలో శనివారం సుమారు 5వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వివరాల్లోకి వెళితే.. అన్న దానానికి మించిన సేవ మరొకటి ఏది లేదని హిందూ పురాణాలు చెబుతున్నాయి. అన్నదానం చేసిన వారిపై దేవుడి కృపా కటాక్షములు వుంటాయని పూర్వీకులు చెబుతుంటారు. అన్నదాత సుఖీభవ అని మన పెద్దలు ఆశీర్వదిస్తూ ఉంటారు. ఏడాదిలో ఒక్కసారి వేలాది మందికి అన్నదానం చేస్తూ తన సేవ దాతృత్వాన్ని అన్నదాత రామ్ దిన్ చాటుకున్నారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం భారీ ఘాట్ బస్తీకి చెందిన రామ్ దిన్ వ్యాపార రీత్యా పులివెందుల ప్రాంతానికి వచ్చి స్థిరపడ్డారు. రామ్ దిన్ ప్రతి యేటా కార్తీక మాసంలో అన్నదాన కర్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఐదు వేల మందికి భోజనం అందిస్తున్నారు. కార్తీక మాసం లోని నాలుగు వారాల్లో ఏదో ఒక వారం ఎంపిక చేసుకుని అన్న దాన కార్యక్రమం చేపడతారు. ఈ క్రమంలో శనివారం గండి క్షేత్రం నందు అన్నదానం చేయ డం రామ్‌దిన్ అల వాటు గా మార్చుకున్నా డు. ఈ కార్తీక మాసంలో ఈ దఫా కూడా గండి క్షేత్రం నందు శనివారం దాదాపు 5వేల మందికిపై గా కుటుంబ సభ్యులతో కలిసి అన్నదా నం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏడాది అన్నదానం చేస్తున్న రామ్ దిన్ ను గండి క్షేత్రం ఈవో వెంకటసుబ్బయ్య . చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమం లో రాందేవ్ బృందం పాల్గొన్నారు.

రేపు వనభోజన కార్యక్రమం

విశాలాంధ్ర- రామాపురం : మండలం నేలకంఠరావు పేట సమీపంలో ఉన్న దర్గా వద్ద చివరి కార్తీక మాసంలో ఆఖరి సోమవారం నాడు వనభోజన కార్యక్రమం జరుగుతుందని ఆలయ కమిటీ స్వామీజీలు సత్యమయ్య స్వామీజీ శంకరయ్య స్వామీజీలు తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటల నుంచి దర్గా వద్ద వెలసిన సాయిబాబా మందిరంలో మరియు దర్గా స్వామి మాతాజీ లా విగ్రహాల కు అభిషేకము అనంతరం వేద పండితులచే పూజా కార్యక్రమం తీర్థప్రసాదాలు మధ్యాహ్నం వనభోజన కార్యక్రమం జరుగుతుంది అనివారు తెలిపారు ప్రతి ఏటా కార్తీక్ మాసం లో ఏదో ఒక సోమవారం నాడు దర్గా వద్ద వనభోజన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. వచ్చిన భక్తులందరికీ ఈ వనభోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రియాంకాగాంధీ గెలుపుపై కాంగ్రెస్ నేతల హర్షం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కేరళ రాష్ట్రంలోని వాయనాడ్‌లో జరిగిన లోక్‌సభ ఉప ఎన్నికల్లో ప్రియాంకాగాంధీ 4లక్షల పైచిలుకు మెజారిటీతో గెలుపొందినందుకు జిల్లా కాంగ్రెస్ నాయకులు విజయజ్యోతి, అలీఖాన్, బండి జకరయ్యలు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో పాగా వేస్తుందని రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. జార్ఖండ్ రాష్ట్రంలో కాంగ్రెస్ కూటమి ప్రభుత్వం ఏర్పడడం సంతోషమన్నారు.

నవ్యాంధ్ర ఎంఆర్‌పీఎస్ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప నగరంలోని మాసాపేటలో శనివారం నవ్యాంధ్ర ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో 9వ నవ్యాంధ్ర ఎంఆర్‌పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు గుడిమె జయరాజు మాదిగ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9వ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. రాబోయే కాలంలో ఎస్సీ వర్గీకరణ లో మాదిగలకు ఆశాజనకంగా రిజర్వేషన్ వస్తుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి ఆవిష్కరణలు మరిన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.గరుడాద్రి, నాయకులు జి.శ్రీనివాసులు, వి.సురేష్, ఓబులేసు, సుధాకర్, కుళాయప్ప పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార గ్రామీణ నీటి పారుదల సంస్థ:: కడప విభాగం

షార్ట్ టెండర్ ప్రకటన

టెండరు నోటీసు నెం. 10/ఇఇ/ఆర్‌బిసి/కెడిపి/ 2024-25 తేది : 23.11.2024

వైఎస్ఆర్ జిల్లా యందు 105.00 లక్షల అంచనా విలువ గల వివిధ గ్రాంట్స్ క్రింద మంజూరు అయిన 05 పనుల కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండరు షెడ్యూలు దరఖాస్తు చివరి తేది 27.11.2024, టెండరు స్వీకరణకు చివరి తేది 02.12.2024 మ॥ 3.30 గంటల వరకు.

మిగతా వివరములకు కార్యాలయ పనివేళ యందు సంప్రదించవలసినదిగా కోరడమైనది.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు

ఇళ్ల నిర్మాణానికి దరఖాస్తు చేసుకోండి:ఎంపిడిఓ

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలో పలు గ్రామాల్లో ఉన్న అర్హులం దరూ ఇళ్ల నిర్మాణానికి ఈనెల 30 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకో వాలని ఎంపిడిఓ జవహర్ బాబు, హౌసింగ్ ఏఈ రమేష్ నాయక్ పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంజనీ రింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు,వెల్ ఫేర్ అసిస్టెంట్లతో అభివృద్ధి, సంక్షేమంపైన సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ఇళ్లకు సంబం ధించిన అర్హులందరూ వారి గ్రామాల్లోని సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు దరఖాస్తు చేసుకోవాలని, అందుకు కావాల్సిన పత్రాలు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డ్,బ్యాంకు పాస్బుక్,రేషన్ కార్డు అందించాలని కోరారు.ఈ అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బేస్ క్యాంపును ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎఫ్ఓ

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఒంటిమిట్ట ఫారెస్ట్ రేంజ్ నందు శనివా రం చీతల్ బేస్ క్యాంపును చౌసింగా బేస్ క్యాంపును ఇన్చార్జి డీఎఫ్ఓ దివాకర్ సబ్ డి ఎఫ్ ఓ స్వామి వివేకానంద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా వన విహార్ రఫ్ స్కెచ్ ను పరిశీలించారు. బేసింగా బేస్ క్యాంప్ నందు తుపాకుల పనితీరును పరిశీ లించారు. అంతేగాక వన్యప్రాణుల పరిరక్షణ కు సిబ్బంది భద్రత గురించి పలు సూచన చేశారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎఫ్ ఆర్ ఓబాలసుబ్ర మణ్యం ఫారెస్ట్ అధికారి బ్రహ్మయ్య సిబ్బంది పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగాలు పరిశీలన

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని నులివీడు గ్రామం లో వరి పంట కో త ప్రయోగా లను జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ పరిశీలిం చారు. శనివారం ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి దిగుబడిని లెక్కించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడు తూ కోత ప్రయోగాలు సర్వే నంబర్ వివరాలను క్షేత్ర స్థాయిలో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎరువులు,పురుగు మందు లు, ఆశించిన తెగుళ్ళ విత్తనాల సేకరణ తదితర అంశా లను కూడా నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్ర మంలో మండల వ్యవసాయ అధికారి వెంకటరమణ రెడ్డి,జేడీఏ కార్యాల యం టెక్నికల్ ఏఓ రమేష్ రాజు, సిబ్బంది మణి, రాణా ప్రతాప్,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎగువగొట్టివీడు విద్యార్థులు

విశాలాంధ్ర-గాలివీడు: రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీల కు ఎగువగొట్టివీడు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థు లు బాల గంగాధర్ నాయు డు,కె. శివ లు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు బి.శ్రీనువాసులు పేర్కొన్నారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ ముక్కవారిపల్లె ఏపీ రెషిడెన్షి యల్ పాఠశాల లో జరిగిన జిల్లాస్థాయి త్రోబాల్ పోటీల్లో అండర్ 14 విభాగంలో 9 వ తరగతి చదువు తున్న తమ పాఠశాల విద్యార్థులు ఇరువురు అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యా రన్నారు. వీరి ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాలు జె.వెంకట్రా మిరెడ్డి,ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఏపీజీబీ ప్రధాన కార్యాలయం తరలిస్తే ఉద్యమం తప్పదు

సీఎం చంద్రబాబునాయుడుకి సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర బహిరంగ లేఖ

విశాలాంధ్ర-కడప రూరల్ : ఐదు మాసాల కూటమి పాలనలో రాయలసీమలో ఒక్కటంటే ఒక్క పరిశ్రమ లేదా సంస్థ ఏర్పాటు చేయకపోగా ఇదివరకే మంజూరయిన కడప కొప్పర్తిలో యం.ఎస్. యం. ఈ టెక్నాలజి సెంటర్ను మంగళగిరికి తీసుకుపోవడం, పులివెందుల మెడికల్ కళాశాలకు కేటాయించిన 50 సీట్ల భర్తీని రద్దు చేయించ డం, కడప నగరపాలక సంస్థ కమీషనర్గా ఉన్న ఐఏఎస్ ను సిఆర్ డిఏకు తీసుకుపోవడం, యోగివేమన యూని వర్సిటీలో కామాచారిని వి.సిగా నియమించి అప్రతిష్టపాలు చేయడం, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాల యాన్ని కూడా అమరావతికి తరలించాలన్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోకపోతే తప్పదని శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర బహిరంగ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ హక్కులు, అవకాశాలను కోల్పోయి దగాపడ్డ వెనకబడ్డ రాయలసీమ నిత్యం కరువు, వలసలకు, ఆత్మహత్యలకు నిలయంగా మారింది. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు ముందు శ్రీభాగ్ ఒప్పందం ఉల్లంఘించ బడి, అపోహలు, అనుమానాల మధ్య కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టును కోల్పోయి, కర్నూలు రాజధానిని కోల్పోయి, తుంగభద్ర డ్యాంను కోల్పోయిన రాయలసీమ ప్రజలు రాష్ట్రం విడిపోయినా, రాష్ట్రం కలిసిన ప్రతి సందర్భంలో నష్టపోయే ప్రాంతం ఏదైనా ఉందంటే అది రాయలసీమే. పాలించే పాలకులు ఈ ప్రాంతం వారయినా ఈ ప్రాంతం ప్రజల ప్రయోజనాలను కాపాడటంలో ఘోరంగా విఫలమయ్యారు. గత రాక్షస పాలన అంతానికి ఆజ్యం పోసిన రాయలసీమ ప్రజలకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చి ఐదు మాసాలలో అనేక సంస్థలు రాయలసీమ నుండి తరలించడం చంద్రబాబు వివక్షత అనుకోవాలా... లేక రాజకీయ కక్ష్యసాధింపు అనుకోవాలా రాజకీయ కక్ష్యసాధింపు అనుకోవడానికి కూడా ఈ ప్రాంత ప్రజలు కూటమిక్ ఓట్లు, సీట్లు కట్టబెట్టారు కదా.. మరి ఎందుకు ఏమీ చేసినా ఈ ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజా ప్రతినిధులు మాట్లాడలేరనా, మాట్లాడే సత్తా లేదనా.. రాయలసీమ గ్రామీణ బ్యాంకు పేరు మారిస్తే ఊరికే ఉన్నారు కదా అని ఊరే మారిస్తే ఎలా ఊరుకుంటారు ఉద్యమాలు చేయకుండా కేంద్రంలో ఉన్న సర్కార్ రాష్ట్రంలో ఉన్న కూటమి సహకారంతో నడుస్తున్నది రాష్ట్రానికి, రాయలసీమకు కొద్దో, గొప్పో న్యాయం చేస్తుందని అనుకుంటే రాయలసీమ పట్ల వివక్షత చూపి నిర్లక్ష్యం చేస్తే మాత్రం తెలంగాణా తరహా ఉద్యమానికి ఆజ్యం పోసినట్లు అవుతుందని పాలక ప్రభుత్వాలు గ్రహించి అభివృద్ధిని వికేంద్రీకరించి రాయిసీమ ను రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. చంద్రశేఖర్, కేసీబాదుల్లా పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం :సిడిపిఓ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: సమాజంలో బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం అని స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారిణి టిపి సౌభాగ్యమ్మ పేర్కొన్నారు. శనివారం కోడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద బాల్య వివాహాలకు వ్యతిరేకంగా జరిగిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమశాఖ సిబ్బందే కాకుండా స్థానికులు కూడ బాల్య వివాహల నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ ను సాధిద్దామని పిలుపు నిచ్చారు. బాల్య వివాహాలకు సిద్ధమౌతున్నారని సమా చారం తెలిస్తే తక్షణం సంబంధిత అధికారులకు తెలియజేయాల న్నారు. బాల్య వివాహాల వలన మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురౌతారన్నారు. బాల్య వివాహాలను నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ టిపి సౌభాగ్యమ్మ,పి రామలక్ష్మి,సూపర్ వైజర్లు సుబ్బలక్ష్మి,నిర్మల,అంగన్ వాడి టీచర్లు పాల్గొని బాల్య వివాహాలు జరగకుండా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

రేపు ఖాజీపేటలో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

విశాలాంధ్ర - ఖాజీపేట : మండల పరిధిలోని పుల్లూరు పంచాయతీలో గల శ్రీ అయ్యప్పస్వామి దేవస్థానం నందు సోమవారం శ్రీ అయ్యప్ప స్వామి విళక్కి పూజ నిర్వహించనున్నట్లు ఆలయకమిటి వారు తెలిపారు. కార్యక్రమం లో భాగంగా సోమవా రం ఉదయం 5 గంటలకు మూల విరాట్లకు పంచా మృత అభిషేకం చేసి అనంతరం 7:15 ని గణపతి పూజ, స్వస్తివాచకము, ప్రధాన కలశ స్థాపన కార్యక్రమం ఉంటుందని 8:30 ని ఉత్సవ మూర్తులకు అభిషేకానంతరం ఉదయం 10:00 గంటలకు గణపతి, సుబ్రమణ్య, నవగ్రహ, లక్ష్మీనారాయణ, రుద్ర స్వాహాకార హరిహరపుత్ర అయ్యప్ప స్వామి హెూమము కార్యక్రమం మధ్యాహ్నం 12:00గం మహాపూర్ణాహుతి, తీర్థ ప్రసాద వినియోగం మధ్యాహ్నం 12:15 కు అన్నదాన కార్యక్రమముతో పాటు మధ్యాహ్నం 1:00గం అయ్యప్ప స్వామి ప్రధాన కలశం లక్ష్మీ ద్రా ఉంటుందన్నారు. మధ్యాహ్నం 1:30ని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి లడ్డు వేలం పాట సాయంత్రం 3:00 గంటలనుండి శ్రీ అయ్యప్ప స్వామి వారి గ్రామోత్సవము కార్యక్రమము, చెక్కభజన, కోలాటం బ్రహ్మాండమైన బాణసంచాలతో కన్నుల పండుగగా జరుగునని తెలిపారు. దీపోత్సవము లో పాల్గొను భక్తాదులు ముఖ్యంగా స్త్రీలు 1:00 గంటకు దేవస్థానమునకు చేరుకొనవలెనని కోరారు.. అవసరమైన సామాగ్రి దేవస్థానము వారు సమకూర్చుస్తారని తెలిపారు. కార్యక్రమ ములన్నియు ప్రధాన అర్చకులు బోయలకుంట్ల రాజశేఖర్ శర్మ, ఆలయ కమిటి వారి ఆధ్వర్యంలో జరుగును. కన్నెస్వాములు ఉపవాసముతో సోమవారం ఉదయం 6:00 గంటలకే శ్రీ అయ్యప్పస్వామి ఆలయం వద్దకు రావాలసిం దిగా కమిటీ సభ్యులు కోరారు. కావున భక్తాదులెల్లరు ఈ కార్యక్రమములలో పాల్గొని ధన, వస్తు రూపేన సహాయ సహకారములు అందించి అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావలసినదిగ గురుస్వాములు, ఆలయ కమిటీ మెంబర్లు,ఆలయ అధ్యక్షులు కోరారు.

పేద విద్యార్థులకు విద్యనందించడం హర్షణీయం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : భగవాన్ సత్య శ్రీసత్య సాయి సేవ సమితి. సత్య సాయి బాబా ట్రస్ట్ తరపున ఎందరో పేద విద్యార్థులకు విద్యా బోధన చేయడం ఎంతో అభినందనీయమని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ జి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం సత్య సాయి బాబా 99 జన్మదిన ఉత్సవాలు సందర్భంగా కడప నగరంలో ఉన్న సత్య సాయి బాబా మం దిరం నందు లక్ష్మి రెడ్డి ఆయన చిత్రపటా నికి పూలమాల చేయడం జరిగినది. ఆ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కుల మతాల కతీతంగా శ్రీ శ్రీ సత్య సాయి బాబా ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని ఆయన ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమం లో నగర ప్రముఖులు వీరభద్రయ్య, అబ్దుల్ రాయల్ కరీముల్లా, ఓబుల్ రెడ్డి,ఇలియాస్. కన్వీనర్. పుట్ట రంగయ్య. సాయికుమార్. పుట్ట లక్ష్మి. స్వర్ణలత. నాగసుధా. శిల్ప. విద్యార్థులు పాల్గొన్నారు.

40 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర -సుండుపల్లె: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాయవరంకు చెందిన 40 కుటుంబాలు టిడిపిలోకి చేరినట్లు తెలుగుదేశం పార్టీ రాజంపేట ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాల యంలో కండువా కప్పి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనను మెచ్చి రాయవరం కు చెందిన సయ్యద్ ఫాజిల్ తోపాటు 40 మైనార్టీ కుటుంబాలు పార్టీలో చేరడం సంతోష దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజమ్మ, చప్పిడి రమేష్ నాయుడు, యూనియన్ భాషా, ఆనంద్ నాయక్, ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి సంబరాలు

విశాలాంధ్ర-నందలూరు : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అద్భుత విజయం సాధించడంతో స్థానిక బీజేపీ నాయకులు శనివారం సంబరాలు చేసుకు న్నారు. ఈ నేపథ్యంలో అరవ పల్లెలోని ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద పటాసులు పేల్చి, మిఠా యిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ డా. అరిగె రాంప్రసాద్, రాష్ట్ర మైనార్టీ మోర్చా నాయకులు షబ్బీర్ అహ్మద్, గిరిజ మోర్చా నాయకులు మస్తానయ్య, బీసీ నాయకులు హిమగిరి యాదవ్, మండల అధ్యక్షుడు శివారెడ్డి, కమల్ బాషా, మల్లి, గెలివి శివశంకర్ శెట్టి హాజరయ్యారు.

సీపీఐ కార్యాలయంలో ప్రేమ వివాహం

విశాలాంధ్ర-కడప రూరల్ : అనంతపురం పట్టణం, కాట్టిగాని కాలువ గ్రామానికి చెందిన పుల్లలరేవు ఎర్రి స్వామి రామస్వామి, రామసుబ్బమ్మల కుమార్తె పి.మహేశ్వరి కడప జిల్లా మైదుకూరు పట్టణం శాంతినగర్ కు చెందిన మెటపోతుల ఆనందరావు, సునీత కుమారుడు ప్రసన్న కుమార్‌ల కులాంతర ప్రేమ వివాహాన్ని శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, నగర కార్యదర్శి వెంకట శివ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి, పి.శ్రీరాములు, ప్రభాకర్, సుబ్బరాయుడు, పి.భాస్కర్, భాగ్యలక్ష్మి, షావలి, నాగేశ్వరరావు, తేజ, అరుణ్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రియాంత గెలుపు..జార్ఖండ్ విజయం హర్షణీయం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: కేరళ రాష్ట్రంలోని వాయనాడ్ ఉప ఎన్నికలో ప్రియాంక గాంధీ గెలుపు, జార్ఖండ్ ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం హర్షణీయమని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి పేర్కొన్నారు. శనివారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు బాణా సంచా కాల్చి,మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలోని వయనాడు లోకసభ కు జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ భారీ మెజారిటీ తో గెలవడం హర్షణీయమన్నారు. ప్రియాంకా గాంధీ గెలుపు భవిష్యత్ భారత రాజకీయాలలో ఒక మలుపు అని తులసి రెడ్డి అన్నారు. జార్ఖండ్ అసెంబ్లీ కి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్, జార్ఖండ్ ముక్తి మోర్చా,లతో కూడిన ఇండియా కూటమి మళ్ళీ అధికారంలోకి రావడం, గతానికంటే ఎక్కువ సీట్లు రావడం హర్షణీయం అని తులసి రెడ్డి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, చెన్న కేశవ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,ఆరు సెల్ల సుబ్బ రాయుడు, బద్రి,వెంకటేష్,మాష్,రవి ,అయిచర్ రమణ పాల్గొన్నారు.

సమాజ అభివృద్ధిలో భాగస్వామి కావాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : మహిళగా నిన్ను నీవు రక్షించు కునేందుకు కావాల్సిన రక్షణ చట్టాల గురించి తెలుసు కొని అవగానన కలిగి సమాజాభివృద్ధిలో భాగస్వామిరాలు కావాలని బద్వేలు కోర్టు సీనియర్ సివిల్ జడ్జి పద్మశ్రీ పిలుపునిచ్చారు. కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలో ఎంపిడీఓ కార్యాలయంలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, జాతీయ మహిళా మిషన్ ఆధ్వర్యంలో మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టాలను ఎవరు దుర్వినియోగం చేసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు, అత్తా మామల పట్ల బాధ్యత ఉండాలని, అలా కాకుండా వేదిస్తే మీరు కూడా శిక్షార్హులే అన్నారు. ఈవ్ టీజింగ్ చేస్తే మొదట పోలీసు స్టేషన్లో పిర్యాదు చేయాలన్నారు. గృహహింస, వేధింపులు రెండు రకాలుగా ఉంటాయని ఒకటి గృహంలో, మరొకటి బహిరంగంగా ఉంటాయన్నారు. అవి వాస్తవాలు అయితే పిర్యాదు చేయాలన్నారు. సోమరితనం వదిలి కష్టపడి అందరికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, అడ్వకేట్స్ బ్రహ్మారెడ్డి, డివిఎస్ఆర్ కృష్ణ, ఎంపిడిఓ రమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజీవ్ రెడ్డి, పొదుపు సంఘాల మహిళలు, పోలీసు సిబ్బంది, డిఆర్డీపి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో బీజేపీ బలోపేతం

- లక్ష 25వేల సభ్యత్వాలు- నియోజకవర్గంలో 60వేలు

భాజపా జిల్లా అధ్యక్షులు శశిభూషణ్‌రెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జిల్లాలో భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎర్రగుంట్లలోని ఎన్డీఏ కూటమి కార్యాలయంలో బీజేపీ కార్యకర్తల సమావేశం జరిగింది. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ సంస్థాగత నిర్మాణం లో భాగంగా జిల్లాలో లక్ష 25వేల మందిని సభ్యులుగా చేర్పడం జరిగిందన్నారు. అలాగే జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గంలో సుమారు 60వేల మంది భాజపా సభ్యత్వం స్వీకరించినట్లు తెలిపారు. క్రియాశీలక సభ్యులు, మండల కమిటీ సభ్యులు, బూత్ కమిటీ సభ్యుల నియామకంపై దృష్టి సారించినట్లు తెలిపారు. డిసెంబర్ నాటికి మండల కమిటీల ఏర్పాటు జరుగుతుందన్నారు. రాష్ట్రంలో భాజపా బలపడు తోందని ఇందుకోసం అవసరమైన కసరత్తు జరుగుతు న్నట్లు వివరించారు. త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాలు కైవసం చేసుకునేందుకు వీలుగా ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతోందని గుర్తుచేస్తూ అందులో భాగంగానే విజయవాడ నుండి బెంగుళూరుకు ఆరు వరుసల జాతీయ రహదారి నిర్మాణంతో పాటు నంద్యాల జిల్లా చాగలమర్రి నుండి రాయచోటికి కూడా జాతీయ రహదారి నిర్మాణం పనులు జరుగుతున్నట్లు శశిభూషణ్ వివరించారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశంలోనే అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని ఈ కారణం గానే మహారాష్ట్రలో మూడు వంతుల మెజారిటీని ప్రజలు కట్టబెట్టారని ఆయన గుర్తుచేశారు. ఈ సంద ర్భంగా మహారాష్ట్ర విజయాన్ని కాంక్షిస్తూ భారీ కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి మండల ఇన్‌చార్జి మధుసూదన్‌రెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపుపై స్థానిక నేతల హర్షం

విశాలాంధ్ర-చెన్నూరు : మహారాష్ట్రలో అత్యంత భారీ విజయంతో భారతీయ జనతా పార్టీ గెలుపొందడంపై మండల బీజేపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. మండల అధ్యక్షుడు గాడి భాస్కర్, సీనియర్ నాయకులతో కలిసి కడప-కర్నూలు జాతీయ రహదారిపై బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం బీజేపీ నేతలు మాట్లాడుతూ మూడు దఫాలుగా మహారాష్ట్రలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తున్నదని హ్యాట్రిక్ విజయం సాధించడంపై సంబరాలు అంబరాన్నంటాయన్నారు. ఏది ఏమైనా దేశంలో బీజేపీ బలపడిందని ఆంధ్రప్రదేశ్‌లో కూడా మెల్లమెల్లగా బలపడుతోందన్నారు. రాబోవు కాలంలో భారతీయ జనతా పార్టీ మరింత ప్రజల నుంచి ఆదరణ చూరగొంటుందని భవిష్యత్ కూడా ఇలాగే కొనసాగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు మాదినేని రామసుబ్బయ్య, మాజీ మండలాధ్యక్షుడు రెడ్డిప్రసాద్, బీజేపీ యువ నాయకులు రాజేష్‌రెడ్డి, సరోజమ్మ, అతికారి రవికుమార్, శివరాం, రమేష్, శ్రీనివాసరాజు, వెంకటరమణ, పాల్గొన్నారు.

బాలికలకు న్యాయం చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర- కడప : కడప మహిళా శిశు సంక్షేమ శాఖ, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం, అంతర్జాతీయ దత్తత మాసం కార్యక్రమంలో భాగంగా కడప లోని శ్రీ చైతన్య ప్రైవేట్ కాలేజీ యందు విద్యార్థినులకు బాలల న్యాయ చట్టం ,ఫోక్స్ చట్టము, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పై అవగాహన కల్పించారు.వీటితో పాటు పిల్లలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు ,వాటి బారిన పడకుండా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కౌమార దశలో ఉన్న పిల్లలు ఏ పని చేసినప్పటికీ ఆలోచించి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా జాగ్రత్త పడాలని, సత్ప్రవర్తనతో మెలగాలని అప్పుడే మీరు అనుకున్నటువంటి గమ్యాన్ని చేరుకోగలరని ఈ సందర్భంగా వక్తలు సూచించారు. తొందర పాటు నిర్ణయాలతో ఉజ్వల భవిష్యత్తు కోల్పోకూడదని అవగాహన కల్పిం చారు.ఈ కార్యక్రమంలో లీగల్ కమ్ ప్రొబేషన్ ఆఫీసర్ పి ఆర్ సునీత రాజు,సామాజిక కార్యకర్త బి లక్ష్మి ప్రసన్న ,పారా మెడికల్ వైయస్ సి అశ్విని, ఐసిడిఎస్ సూపర్వైజర్ రెడ్డెమ్మలు పాల్గొన్నారు.

పేదలకు బట్టల పంపిణీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కందుల లక్ష్మమ్మ 33వ వర్ధంతి సందర్భంగా శనివారం ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ నాన్ టీచింగ్ స్టాఫ్ అందరికీ వస్త్ర దానం, వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. కరస్పాండెంట్ కే రాజేశ్వరి ఘన నివాళి అర్పించారు. అనంతరం మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి ఉన్నత ఆశయాలతో స్థాపించిన ఈ విద్యా సంస్థల్లో ఎందరో నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారని సంతోషం వ్యక్తం చేశారు.ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి రత్నమ్మ మాట్లాడుతూ 2008 లో స్థాపించిన ఈ విద్యా సంస్థ మరింత అభివృద్ధి చెంది మరింత మంది విద్యార్థులకు చేయూత నివ్వడంపై హర్షం వ్యక్తం చేశారు.

..పింఛన్ కష్టాలు

(మొదటి పేజీ తరువాయి) చేసింది. నవంబర్ 1 నుంచి పథకం లబ్ది అమల య్యేలా చర్యలు తీసుకోనున్నారు. ఈ నెలలో పింఛన్ అందుకోని లబ్దిదారులకు డిసెంబంలో రెండు నెలలు కలిపి చెల్లిం చనున్నారు. నవంబర్, డిసెంబర్‌లో సొమ్ము తీసుకోని వారికి జనవరిలో మూడు నెలల మొత్తం అందజేస్తారు. వరుసగా మూడు నెలల పాటు లబ్ది పొందని వారిని శాశ్వత వలసదారులుగా గుర్తించి పింఛన్ నిలిపి వేస్తారు. శాశ్వత వలసదారులు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, ఎంపీడీవోలు, పురపాలక కమిషనర్ల ద్వారా పించన్ నిలిచిన మూడు నెలలలోపు పునరుద్దరించడానికి దరఖాస్తు చేసుకోవచ్చు. వారికి బకాయిలు అందజేయకుండా ప్రభుత్వం అనుమతించిన నెల నుంచి పింఛన్ అందజేస్తారు.

సద్వినియోగం చేసుకోవాలి: ఉపాధి నిమిత్తం వలసవెళ్లే వారు ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవహరించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు చెబుతున్నారు. మూడు నెలలకొక సారి పింఛన్ తీసుకొనే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

...పట్టుకొమ్మలు

(మొదటి పేజీ తరువాయి) అలాగే రాజంపేట నియోజక వర్గం రాష్ట్రంలోనే టాప్ లో ఉండబోతుందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గంలో వచ్చిన ఓట్ల సంఖ్య 85 వేలు అని, ప్రస్తుతం సభ్యత్వాలు సైతం 85 వేలు దాటాయని అన్నారు. గత వైసిపి పాలనను ప్రజలు ఛీదరించు కొని స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు పొందేందుకు ప్రజలు ముందుకొస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని, వారందరి సహకారంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి విజయకేతం ఎగురవేయ డం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటినుంచే సమాయత్తం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చా రు. ఈ విజయోత్సవ వేడుకలలో ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ నవీన్ చంద్ర లక్ష రూపాయల తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు తరిగోపుల లక్ష్మీనారాయణ, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్వీ రమణ, కొల్లా వారి పల్లి సర్పంచ్ మహేష్, వరదయ్యగారిపల్లి ఎంపీటీసీ నాగార్జున నాయుడు, మాజీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయుడు, తలిశెట్టి రమేష్, ప్రేమ్ కుమార్, జడ శివ, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

...వెబ్‌పోర్టల్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)జిల్లాలోని 501 గ్రామ పంచాయతీలలో గ్రామ పంచాయతీ ప్రొఫైల్ వివరాలను వెబ్ పోర్టల్ లో పొందుపరిచినట్లుగా తెలిపారు. గ్రామ పంచాయతీల ద్వారా అవసరమైన రికార్డుల నవీకరణతో పాటు అదనపు సమాచారం సేకరణ 22.11.2024 నాటికి అన్ని గ్రామ పంచాయతీల యందు పూర్తి చేయడం జరిగిందన్నారు. 3,55,921 అసెస్‌మెంట్‌ల కు గాను 55,000ల అసెస్‌మెంట్‌లు పైన పేర్కొన్న పోర్టల్ నందు డేటా ఎంట్రీ చేయడం జరిగిందన్నారు. అన్ని పన్ను మరియు పన్నేతరములు అసెస్‌మెంట్‌లు/ రికార్డుల డేటా నమోదు ఈనెలాఖరుకు పూర్తి చేయుట కు చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

పిల్లలకు తప్పకుండ టీకాలు వేయించాలి

డిప్యూటీ డియంహెచ్ఓ డా. శాంతికళ

విశాలాంధ్ర -మైలవరం : చిన్నపిల్లలకు తప్పకుండ టీకాలు వేయించాలని డిప్యూటీ డియం హెచ్ఓ డా. శాంతికళ తెలిపారు. శనివారం ఉదయం మండలంలోని వద్దిరాల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతు గర్భిణీ మహిళలకు మరియు పిల్లలకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని సిబ్బందికి ఆదేశించారు. గర్భిణీలకు తగిన జాగ్రత్తల విషయంలో అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రములోని గర్భిణీ ్లకు మరియు పిల్లలకు గుడ్డు,పాలు, భోజనం సక్రమంగా అందించాలని తెలిపారు. అలాగే పలు రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త శైలజ కుమారి, వైద్య సిబ్బంది సుశీల, ఆశ కార్యకర్త మరియు పలువురు పాల్గొన్నారు.

పోస్ట్ ఆఫీస్‌కి బారులు తీరిన ప్రజలు

గ్యాస్ సబ్సిడీ డబ్బులు పోస్ట్ ఆఫీస్ లో అకౌంట్ ఉంటేనే అంటూ పుకార్లు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె పోస్ట్ ఆఫీస్ లో అకౌంట్ లేకపోతే సబ్సిడీ డబ్బు పడదు అంటూ సామాజిక మాధ్యమాల్లో మెసేజ్‌లు రావడంతో మదనపల్లె నియోజక వర్గం వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ నిస్సార్ అహ్మద్ వైకాపా శ్రేణులతో మదనపల్లె హెడ్ పోస్టాఫీసుకు నేరుగా వెళ్లి అసిస్టెంట్ సూపరిండెంట్ నీలిమ, మరియూ హెడ్ పోస్ట్‌మాస్టర్ సునందలను వివరణ కోరారు. మదనపల్లె నియోజక వర్గంలోని ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చి పోస్ట్ ఆఫీస్‌లో అకౌంట్లు తప్పనిసరిగా చేయించుకోవాలంటూ ఎలా చెప్తారంటూ నిస్సార్ అహ్మద్ ప్రశ్నించారు. దీనిపై స్పందించిన పోస్ట్ మాస్టర్ సునంద వివరణ ఇలా ఇచ్చారు. దీపం 0.2 పథకం సబ్సిడీ డబ్బులు పోస్ట్ ఆఫీస్ అకౌంట్‌లోనే పడుతుందంటూ తాము ఎవరికి చెప్పలేదన్నారు. పోస్ట్ ఆఫీస్‌లో అకౌంట్లు తప్పనిసరి అంటూ వచ్చిన సమాచారం పూర్తిగా అవాస్తవమన్నారు. రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇకపై నేరుగా బ్యాంకు ఖాతా లో జమ అవుతుంది. కావున ఇది వరకు మీ బ్యాంకు ఖాతాలకు ఆధార్ సీడింగ్/ ఎన్పిసిఐ లింకేజ్ లేని యడల ఇక్కడ ఐపిపిసి ఖాతాను చేసుకోవాలన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతో అనారోగ్యాలు దూరం

సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర – జమ్మలమడుగు : వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకర ఆహారాలవాట్లతో అనారోగ్యాలకు దూరంగా ఉండవచ్చని ప్రముఖ వైద్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి సూచించారు. దేవగుడి ఉన్నత పాఠశాలలో శనివారం ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ప్రేరణతో సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత దంత, కంటి, సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులు, యోగానందరెడ్డి విద్యార్థులకు వైద్య పరీక్షలు జరిపి మందులు, పేస్టులు పంపిణీ చేశారు. డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మంచి అలవాట్లను అలవర్చుకోవాలని, నిత్యం యోగా, వ్యాయామం చేస్తూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందాలన్నారు. మనసు, శరీరం ఆరోగ్యంగా ఉంటేనే విద్యార్థులు చదువు క్రీడల్లో రాణించగలరన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు సమతుల్య ఆహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని చెప్పారు. ఆకు కూరలు, పండ్లు తినడం ద్వారా కంటి సమస్యలు లేకుండా చూసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి , పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-రామసముద్రం: అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రామసముద్రం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌనివారి విజయకుమార్ గౌడ్ తెలిపారు. మండలంలోని ఎలవ నెల్లూరు పంచాయతీ కొత్తూరు గ్రామంలో శనివారం మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ భాష నిధుల నుండి తాగునీటి బోరుకు పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే మండల వ్యాప్తంగా సిమెంట్ రోడ్లు ప్రారంభించినట్లు చెప్పారు. ప్రతి గ్రామంలోనూ సిమెంట్ రోడ్లు వేస్తామని తెలిపారు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలా ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు .ఈ ఈ కార్యక్రమంలో ఈశ్వర రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

26న జరిగే కార్మిక శంఖారావాన్ని జయప్రదం చేయండి

ఏఐటీయూసీ, సీఐటీయూ కార్మిక సంఘాల పిలుపు

విశాలాంధ్ర-బద్వేల్ : శనివారం నాడు స్థానిక సిఐటియు పట్టణ కార్యాలయం నందు ఏఐటియుసి- సిఐటియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ- ఉపాధ్యాయ- కార్మిక -కర్షక -ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 26వ తేదీన దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా స్థానిక రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం వద్ద జరుప తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాల విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ సిఐటియు జిల్లా కార్యదర్శి కాలువ నాగేంద్రబాబులు సంయుక్తంగా మాట్లాడుతూ నేడు కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, సంకీర్ణ ప్రభుత్వం అయినా తమ విధానాల్లో మార్పు లేదని స్పష్టంగా ప్రకటించిందన్నారు. ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం- జనసేన ఉమ్మడి కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అవే విధానాలను అమలు చేస్తున్నాయన్నారు. దేశంలో సర్వసంపదల సృష్టికర్తలైన కార్మికులను, ప్రజలకు తిండి పెట్టేది రైతాంగమైనప్పటికీ కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వానికి వీరికి వ్యతిరేకంగా పనిచేస్తూ కార్పొరేట్లు, పెట్టుబడుదారులకు అనుకూలంగా చట్టాలు చేస్తూ గడిచిన 10 సంవత్సరాలలో 19.20 లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ, పన్ను రాయితీల పేరుతో ప్రజల ధనాన్ని దోచిపెట్టిందన్నారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించలేదని, కార్మికులు ఎంతకాలం పనిచేసిన పర్మినెంట్ చేయకుండా నిర్ణయాలు చేశారని, కాంట్రాక్ట్ - ఔట్సోర్సింగ్, ట్రైని, గౌరవ వేతనం తదితర ముద్దు ముద్దు పేర్లతో కార్మికులను అత్యంత శ్రమదోపిడి చేస్తున్నారన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆపాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, అసంఘటితరంగా కార్మికులైన భవన నిర్మాణం, హమాలీ, ఆటో, రవాణారంగ కార్మికులకు సమగ్ర చట్టం అమలు చేయాలని, సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, ధరలను నియంత్రించి ఆహారం, మందులు, వ్యవసాయ ఉపకరణాలపై జిఎస్టి రద్దు చేయాలని, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ పై ఎక్సైజ్ పన్నులు తగ్గించాలన్నారు. నూతన విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దుచేసి విద్యుత్ ప్రవేటికరణ ఆలోచన విరమించుకోవాలని మరియు తదితర డిమాండ్ల సాధన కోసం నవంబర్ 26వ తేదీన రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం వద్ద నిర్వహించ తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమంలో ఉద్యోగ- ఉపాధ్యాయ- కార్మిక -కర్షక - పెన్షనర్స్- విద్యార్థి- యువజన- మహిళ మరియు మేధావులంతా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బద్వేలు పట్టణ అధ్యక్షులు జివిల్ నరసింహులు, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, ఏఐటియుసి అనుబంధ ఆటో యూనియన్ నాయకులు ఉపాధ్యక్షులు నిత్య, నాయకులు ఆనంద్ వెంకీ హరి, సిఐటియు అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు దియ్యాల హరి, కాలువ శివకుమార్, ఎలక్ట్రిసిటీ యూనియన్ డివిజన్ కార్యదర్శి పి. సి కొండయ్య, హమాలి యూనియన్ నాయకులు మద్దయ్య ఓబులేసు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, పట్టణ అధ్యక్షులు ఎస్.కె మస్తాన్ షరీఫ్, సిఐటియు పట్టణ నాయకులు రాజగోపాల్,శ్రీనివాసులు, వికలాంగుల సంఘం నాయకులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సబ్ జైలును సందర్శించిన న్యాయమూర్తి

విశాలాంధ్ర- **పీలేరు** : ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రెటరీ, పీలేరు సబ్ జైలు ను జడ్జి సందర్శించడం జరిగినది. రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ మరియు చిత్తూరు జిల్లా జడ్జి ఆదేశాల మేరకు పీలేరులో సబ్ జైలు సందర్శించారు. అక్కడ ఉన్న ఖైదీలతో ముచ్చటించారు. వారికి అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసు కున్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు పీలేరు సమీపంలో ఉన్న గురు కుల హాస్టల్స్‌ను సందర్శించారు.చిత్తూరు రోడ్డులో ఉన్న గురుకుల పాఠశాలను మరియు తిరుపతి రోడ్లో ఉన్న గురుకుల పాఠ శాలను జడ్జి సందర్శించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలకు న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్

విశాలాంధ్ర -రాజంపేట: బోయన పల్లిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలకు న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ మాట్లాడుతూ నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ న్యాక్ వారు ఏం గ్రేడ్ ఇవ్వడం గర్వించదగ్గ విషయమన్నారు. విద్యా రంగాలలో ఉన్నత ప్రమాణాలు పాటించి నందుకు ఈ గౌరవం దక్కిం దని తెలియజేశారు. గుణాత్మక విద్య, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ఆధునిక సౌకర్యాలు, పరిశోధన రంగాలలో నాణ్యతకు నిదర్శనంగా తమ కళాశాలకు న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ రావడం జరిగిందని వారు తెలిపారు. ఈ విజయాన్ని సాధించడానికి తోడ్పడిన డీన్ ఆఫ్ అకడమిక్స్ డాక్టర్ ఎన్ మల్లికార్జున రావు, ఐక్యుఏసీ సెల్ కో-ఆర్డినేటర్ కె అజయ్ కుమార్ రెడ్డి, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బందికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ కృతజ్ఞతలు తెలి పారు. అనంతరం కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ చొప్పా గంగిరెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలకు నాక్ ఏ ప్లస్ గ్రేడ్ లభించడం తమ కళాశాలకు గొప్ప విజయమన్నారు. అనంతరం కళాశాల ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి తమ కళాశాలలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిం దన్నారు. గ్రేడ్ తమ కళాశాలకు రావడంతో కళాశాలలోని డీన్స్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

పఠాన్ జమీలకు డాక్టరేట్

విశాలాంధ్ర - **పీలేరు:** పీలేరు పట్టణంలోని ఆర్టీసీ నల్లగుట్టకు చెందిన పఠాన్ జమీల బేగంకు డాక్టరేట్ అవార్డు ప్రధానత్సవం గోవా రాష్ట్రంలోని మార్గోవా ఓ ఫంక్షన్ హాల్లో వాషింగ్టన్ డిజిటల్ యూనివర్సిటీ అకాడమిక్ అడ్వైజర్ రాండిమా పతి రేజ్ ఆధ్వర్యంలో అతిరథ మహారథుల సమక్షంలో ముఖ్య విశిష్ట అతిథి బాలీవుడ్ నటుడు షహబాత్ ఖాన్ చేతులమీదుగా ఈ అవార్డును ప్రధాన ఉత్సవం చేశారు గత 20 సంవత్సరాల నుంచి పటాన్ జమీలాభి గర్భనో ఘర్ బచ్చో ఆందోళన కార్యక్రమంలో విపరీతమైన ధర్నా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం అలాగే సమాజసేవలో పాల్గొనడం సావలంబన సమాజ వికాస సంస్థ,మహిళా మరియు కిషోర్ వ్యస్థ ఉన్న అమ్మాయిలను ఎంప్లాయ్మెంట్ కోసం పని చేయుట నీటి హక్కు సమితి యావత్తు భారతదేశంలో బిల్డింగ్ వర్కర్స్ డొమెస్టిక్ వర్కర్స్ కోసం తన శాయ శక్తుల ప్రభుత్వాలపై పోరాడి ఒత్తిడి చేసి ఉద్యమకారులాలుగా సమస్యలను పరిష్కరించేందుకు జమీలాభి కృషి చేసిన నేపథ్యంలో పలు అవార్డులతో పాటు ఈ ప్రధానమైన డాక్టరేట్ అవార్డును లభించింది దీంతో పట్టణంలోని ఆర్టీసీ నల్లగుట్టలో ఉన్న ప్రముఖులు పీలేరు ప్రజలు సమాజ సేవ సంస్థ కోసం పనిచేస్తున్న పోరాట యోధులు హర్షం వ్యక్తం చేశారు.

చల్లా ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, కృషాలయం కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ శనివారం సంధర్భంగా పట్టణంలోని కొర్రపాడు రోడ్డులో గల పాతబస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొని అన్నదాత చల్లా రాజగోపాల్‌ను అభినందించారు. తన తండ్రి చల్లా శివరామయ్య పేదలకు కడుపు నిండా అన్నం పెట్టాలన్న ఆశయంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. అన్నదాన కార్యక్రమమే కాకుండా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.

జాతీయ లోక్అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

-జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రెటరీ ఎంవిఎస్ పద్మజ

విశాలాంధ్ర - పీలేరు : డిసెంబర్ 14న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో తమ తమ స్టేషన్ నుండి ఎక్కువ మోతాదులో క్రిమినల్ కేసులను రాజీకి పోయే విధంగా చూడాలని కక్షిదారులతో మాట్లాడి పాత కేసులు ఏవే ఉన్నాయో వాటిని విచారించి ఇరు వర్గాల వారిని పిలిపించి కేసులను పరితగతంగా పరిష్కార దిశగా చూడాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ కి తెలియజేశారు. మెయింటెనెన్స్ కేసులు, క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు కుటుంబ తగాదాల కేసులు పరితగతంగా చూడాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రెటరీ ఎం.వి.ఎస్ పద్మజ, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కే రవి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఇన్. గాయత్రి, పీలేరు సీఐ మరియు ఇతర మండల ఎస్సైలు, ఎక్సైజ్ సీఐ, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

పీలేరులో కాంగ్రెస్ సంబరాలు

విశాలాంధ్ర- పీలేరు : జార్ఖండ్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం అలాగే వయనాడులో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంక గాంధీ అఖండ విజయం సాధించడంతో పీలేరులో కాంగ్రెస్ పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. ఎన్ఎస్యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మద్దెల.అమృత్ తేజ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక అజంతా మిట్ట పైన బాణాసంచా పేల్చి అదేవిధంగా మిఠాయిలు పంచుకుని పార్టీ జెండాలు చేత పట్టుకుని జై కాంగ్రెస్, రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి, ప్రియాంక గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు యూసఫ్, చాంద్ భాషా, ఎన్ఎస్యూఐ నేత సంపత్ మాట్లాడుతూ దేశంలో మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలు కాంగ్రెస్ వెనకే ఉన్నారని తెలిపారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు లోకేష్,శివ,సాయి,రూపేష్ పాల్గొన్నారు.

ఘనంగా అక్కినేని నాగచైతన్య జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రముఖ యువ కథానాయకుడు అక్కినేని నాగచైతన్య పుట్టినరోజు సందర్భంగా శనివారం నాడు ప్రొద్దుటూరులో కడప జిల్లా అక్కినేని యువశక్తి ప్రెసిడెంట్ నల్లం రవిశంకర్ ఆధ్వర్యంలో అక్కినేని అభిమానులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అక్కినేని నాగచైతన్య 'జోష్' సినిమాతో తెలుగు సినీ ప్రయాణం మొదలు పెట్టి వైవిధ్యమైన కథలతో పలు చిత్రాలలో నటిస్తున్నారని అన్నారు. అక్కినేని నాగచైతన్య నటిస్తున్న రాబోయే చిత్రం 'తండేల్' ఘన విజయం సాధించాలని కోరుతున్నట్లు తెలిపారు. అలాగే డిశంబర్ 4వ తేదిన నాగచైతన్య వివాహం సంధర్భంగా వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తమకెంతో సహకరిస్తున్న ఆల్ ఇండియా అక్కినేని నాగార్జున ఫ్యాన్స్ అధ్యక్షులు ఏవి రామరాజు, ఎన్.సర్వేశ్వర్ రాము, రత్నాకర్, మోహన్లకు ధన్యవాదాలు తెలిపారు.

అయ్యప్పస్వామి విళక్కిపూజ

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు పట్టణం సంద్యాలరోడ్డులోని శ్రీ అయ్యప్పదేవస్థానం ఆవరణలో ఆదివారం అయ్యప్పస్వామి విళక్కిపూజ, హోమాలు, సాయంత్రం గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు గురుస్వామి వేణుస్వామి తెలిపారు. అయ్యప్ప మాల ధారణ స్వాములు, భక్తులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వసతి గృహంలో పైరత్రం పిచికారి

విశాలాంధ్ర - వేముల : వేముల సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహములో సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య ఆధ్వర్యంలో దోమల నివారణ కొరకు పైరత్రం పిచికారి చేసి, ల్యాబ్ రోటరీ తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి:సిద్ధయ్య మాట్లాడుతూ మలేరియా వ్యాధి ప్లాస్మోడియం అనే పరాన్న జీవి ద్వారా ఇన్ఫెక్ట్ అయిన ఆడ అనాఫిలిస్ అనే దోమ కుట్టడం ద్వారా వస్తుంది. డెంగ్యూ వైరస్ ఇన్ఫెక్ట్ అయిన దోమకాటు తరువాత 3 నుండి14 రోజులలో రావచ్చు.ఇది ఆడ ఈడీస్ దోమ కాటు వ్యాపిస్తుంది ఈడీస్ దోమ పైన తెల్లని చారులు ఉంటాయి దీనిని టైగర్ దోమ అని కూడా అంటారు. ఎవరికైనా జ్వరం వచ్చినట్లయితే వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు వచ్చి రక్త పరీక్షలు చేయించుకోవాలని సిద్ధయ్య అన్నారు. ఈ కార్యక్రమములో ల్యాబ్ టెక్నీషియన్ జబీవుల్లా,సూపర్ వైజార్ లు విజయలక్ష్మి, రమేష్ ఆరోగ్య కార్యకర్త అశ్వని ఆశా కార్యకర్త పద్మావతి పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలపై మౌనమేల?

30 శాతం ఐఆర్ ప్రకటించాలి: ఎస్టీయు రాష్ట్రనాయకులు రమణారెడ్డి, సుబ్రమణ్యం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం మౌనం వీడి వెంటనే 30శాతం మధ్యంతర భృతి (ఐఆర్) ని ప్రకటించాలని ఎస్టీయు రాష్ట్ర అదనపుప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి,రాష్ట్ర సిపిఎస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. శుక్రవారం పోరుమామిళ్ల లోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న రమణారెడ్డి, సుబ్రమణ్యంలు మాట్లాడుతూ, 11వ వేతన సవరణ గడువు ముగిసి 15 నెల లు కావస్తున్నా ఇంత వరకు 12వ వేతన సవరణ ఊసేలేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉద్యోగుల గోడు వినే అవకాశం ఇవ్వకుండా కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తామని హామీఇచ్చి, అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కావస్తున్నా ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలపై నోరు మెదపకపోవడం అన్యాయమన్నారు. ఉపా ధ్యాయులు, ఉద్యోగులకు చెల్లించాల్సిన పీఆర్సీ,డిఎ బకాయిలు, జడ్పీపిఎఫ్, ఎపిజిఎల్ఐ లోన్లు మరియు ఫైనల్ పేమెంట్లు, సరెండర్ లీవ్ బిల్లులు అన్నీ కలిపి సుమారు రూ.30 వేలకోట్ల బకాయిలు నెలల తరబడి పెండింగ్ లో ఉన్నాయని, సీపీఎస్ రద్దు హామీ వంటి ప్రధాన అంశాలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. అదేవిధంగా పాఠశాలల యందలి వంట ఏజన్సీలకు చెల్లించే గౌరవవేతనాలు,వంట ఛార్జీలు పెంచి, విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందేలా నాణ్యమైన సన్నరకం బియ్యం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిలర్ చంద్రహాసరెడ్డి, సీనియర్ నాయకులు బాలరాజు, కస్తూరి శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పుల్లారెడ్డి, గురయ్య, వెంకటరామయ్య, రాజగోపాల్ రెడ్డి, జి.శ్రీనివాసులు,అబ్దుల్ ఉసేన్, మండల శాఖల ప్రధానబాధ్యులు రవీంద్రబాబు, వెంకటరెడ్డి, జయరామిరెడ్డి, బి.శ్రీనివాసులు, కార్యవర్గసభ్యులు పిచ్చయ్య, పీర్ భాష, కె.గురయ్య తదితరులు పాల్గొన్నారు.

యంఆర్పిఎస్ నూతన

గ్రామ కమిటీలను బలోపేతం చేయండి

విశాలాంధ్ర- పీలేరు : ఎంఆర్పిఎస్, ఎంఎస్పి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నూతన గ్రామ మండల కమిటీలు నిర్మాణం వేగవంతంగా జరుగుతోందని అందులో భాగంగానే పీలేరులో కూడా నిర్మాణాలు బలోపేతం చేయాలని ఎంఎస్పి జాతీయ నాయకులు సొట్ట నరేంద్రబాబు, ఎంఆర్పిఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగలు తెలియజేశారు. శనివారం స్థానిక టిటిడి కళ్యాణ మండపం నందు ఎం ఎస్ పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ అధ్యక్షతన నియోజకవర్గస్థాయి ఎంఆర్పిఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎం ఆర్ పి ఎస్ పీలేరు నియోజకవర్గం కో ఇన్చార్జ్ అమరాల వెంకటరమణ, ముస్తూరు విశ్వనాథ, సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, బండ్ల వంక పివి రమణ, ఎంఆర్పిఎస్ వాల్మీకిపురం మండల అధ్యక్షులు గంతా బాలకృష్ణ, కలకడ మండల అధ్యక్షులు హరినాధ, ఎం ఎస్ పి పీలేరు మండల ఇంచార్జ్ నరసింహులు, ఎం ఈ ఎఫ్ నాయకులు సంగీతం రవీశ్వరయ్య, పీలేరు నియోజకవర్గ స్థాయి యువసేన నాయకులు గండికోట రెడ్డి కుమార్, అన్నవరం నరసింహ, నాయకులు గుట్ట కింద పల్లి నాగరాజ, తంగేళ్ల రమణ,దేవేంద్ర, రాము, నరేష్, వర్ల రెడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్టలో బిజెపి సంబరాలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మహారాష్ట్రలో బిజెపి కూటమి తిరుగులేని విజయం బాలరాజు శివరాజు ఒంటిమిట్ట బిజెపి కార్యాలయంలో నేడు మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో288 స్థానాలకు గాను 220 స్థానాలు బిజెపి ఓటమి విజయం సాధించి తిరుగులేని ఆధిత్యంతో ప్రజలే ఇచ్చిన తీర్పును ఘన విజయాన్ని పురస్కరించుకొని స్థానిక కార్యకర్తలతో స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఒంటిమిట్ట బిజెపి మండల శాఖ అధ్యక్షుడు బాలరాజు శివరాజ్ మాట్లాడుతూ మహారాష్ట్రలో అఖండ మెజారిటీతో గెలిచిన మహారాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పాటూరు గంగిరెడ్డి.భాను ప్రకాష్ రాజు. శ్రీ ప్రతాప్ రెడ్డి మహమ్మద్ షబ్బీర్ అలీ.హిమగిరినాథ్ రామయ్య బోడెయ్య.జోహార్ సింగ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు బలిజ సంఘం ఆధ్వర్యంలో

కార్తీక వన మహోత్సవం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల పరిధిలోని రాయచోటి-వేంపల్లి జాతీయ రహదారిలో మర్రిచెట్టు సమీపంలో దాసిరెడ్డి మిట్ట వద్ద నేడు కార్తీక వన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నవ్యాంధ్ర సంఘం సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీరంగి బండెన్న స్వామి పీఠాధిపతి పగడాల లక్ష్మీపతి హాజరు కానున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నవ్యాంధ్ర బలిజ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు దాత్రి వృక్షం వద్ద కార్తిక దీపాలను వెలిగించి తులసి దాత్రి సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి పూజా కార్యక్రమం నిర్వహించి కార్తీక వనసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు వన భోజనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కావున అన్నమయ్య జిల్లాలోని బలిజ సంఘం సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.

కాంట్రాక్ట్ ఉపాధ్యాయులపై

చర్యలు తీసుకోవడం సరికాదు

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి చంద్రశేఖర్

విశాలాంధ్ర-కడప రూరల్ : గత నాలుగు రోజులుగా కమలాపురం బాలయోగి గురుకుల పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయుల పట్ల జరిగిన గొడవలో ఒక విద్యార్థిని కొట్టారనేటువంటి కారణం ఒకటైతే మరోపక్క విద్యార్థినులు వరుస ఆత్మహత్యా యత్నాలతో పత్రికలకు ఎక్కుతున్న బాలయోగి గురుకుల పాఠశాలలో సమస్యకు కారణమైన ఫిజిక్స్ టీచర్ సుభద్రమను వదిలేసి కాంట్రాక్ట్ పార్ట్ టైం టీచర్లకు నోటిఫికేషన్ చర్యగా చర్యలు తీసుకోవడంపై సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పీ చంద్రశేఖర్ మండిపడ్డారు. గత మూడు రోజులుగా సుభద్రమ్మ పాఠశాలలోని విద్యార్థినిల పట్ల ఉపాధ్యాయుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ ప్రిన్సిపాల్కు వ్యతిరేకంగా చెప్పాలంటూ లేకపోతే మీ అంతు చూస్తాం అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఇవన్నీ తెలిసినా జిల్లా డిసిఒ తనకేమీ పట్టనట్టు ఎవరు ఇస్తున్నారని పార్ట్ టైం కాంట్రాక్ట్ టీచర్ల పైన చర్యలు తీసుకొని కారకులను గాలికి వదిలేసారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జిల్లా విద్యాశాఖలో ఆర్జేడిగా పనిచేసిన రాఘవరెడ్డి తనకు సమీప బంధువని నేను తలుచుకుంటే మీ అంతు చూస్తానని ఉపాధ్యాయని పట్ల బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. సమస్యలకు కారణమైన సుభద్రమ పైన చర్యలు తీసుకోకుండా సుభద్రమ్మ పెంచి పోషించినటువంటి వారిపైన గ్రూపు రాజకీయాలు చేసి స్కూల్లో ఇన్ని కారణాలకు సమస్యలకు కారణమైన సుభద్రము పైన ఎటువంటి చర్యలు తీసుకోకపోగా ఇద్దరు కాంట్రాక్టు పార్ట్ టైం టీచర్ల పైన చర్యలు తీసుకోవడం వారిని బలి పశువులు చేయడం సరికాదని తక్షణం సుభద్రం పైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

పేదలకు సాగు భూమి, ఇళ్ల స్థలాలు

సాధించే వరకు పోరాటం

డిసెంబర్ 2న పులివెందుల, 16న బద్వేల్ ఆర్.డి.ఓ కార్యాలయం వద్ద ఆందోళన

డిహెచ్‌పిఎస్, గిరిజన సమాఖ్య సంయుక్త సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపు

విశాలాంధ్ర-కడప రూరల్ : జిల్లాలో అర్హులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పేదలకు సాగు భూమి, ఇంటి స్థలాలు సాధించే వరకు పోరాటం చేయాలని స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన డిహెచ్పిఎస్, గిరిజన సమైక్య సంయుక్త సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు పాలక ప్రభుత్వాలు అర్హులైన వారికి రెండు ఎకరాల సాగు భూమి, ఇంటి స్థలాలు ఇచ్చి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఓట్లు పొంది అధికారంలోకి రాగానే విస్మరించడం పరిపాటిగా మారిందన్నారు. పాలక ప్రభుత్వాలు ఏవైనా నిజమైన పేదలకు న్యాయం జరగడం లేదన్నారు. అధికారులు అధికార పార్టీ నేతల కనుసన్నల్లో డీకేటి మాఫియా కు వత్తాసు పలుకుతూ రెవిన్యూ రికార్డులు తారుమారు చేసి, విలువైన ప్రభుత్వ వంక, వాగు, చెరువు, రస్తా, అసైన్డు, దేవాలయ, ఈనామ్, వక్ఫ్ బోర్డు భూములనే కాకుండా స్మశానాలు కూడా ఆక్రమించు కొని అమ్ముకొని సొమ్ము చేసుకునేందుకు అడ్డగోలు అనుమతులు మంజూరు చేస్తు న్నారని వారు ఆరోపిం చారు. పేదవాడికి సాగు భూమి పంపిణీకి నిరాకరిస్తున్న అధికా రులు భూ బదలాయిం పుల పేరుతో ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టుకు న్నారని అలాంటి అధికారుల భరతం పట్టి రెవిన్యూ విభాగాన్ని ప్రక్షాళన చేయాలని వారు డిమాండ్ చేశారు. అందుకోసం డిసెంబర్ 2న పులివెందుల, 16న బద్వేల్ ఆర్.డి. ఓ కార్యాలయం వద్ద జరుగు ఆందోళన జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి చంద్రశేఖర్, ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్, అధ్యక్షులు బ్రహ్మం, డిహెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఇమ్మానియేల్, నాగేశ్వరరావు, పడిగే వెంకటరమణ, పెంచలయ్య, ప్రసాద్ రావు, ప్రసాద్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

25 నుంచి పక్కా గృహాలకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-రామాపురం : అర్హులైన లబ్ధిదారులు ఈనెల 25 నుంచి పక్కా గృహాలకు దరఖా దరఖాస్తు చేసుకోవా లని హౌసింగ్ ఏఈ కేవన్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతకు ముందు హౌసింగ్ పథకం క్రింద ప్రభుత్వ ఇంటి పట్టా ఇచ్చి ఆన్‌లైన్ కాని వారు మరియు గ్రామాల్లో సొంత స్థలం ఉన్నా వారు ఓ డబ్ల్యు ఎన్ సైట్ పథకం క్రింద ఇల్లు కట్టుకోనుటకు ఆన్‌లైన్ చేయుటకు , పి ఎం ఏ వై 2.0 స్కీం కింద కొత్త మంజూరు చేస్తారన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారులు అప్లైన్ చేసిన సర్టిఫికెట్లను స్థానిక హౌసింగ్ కార్యాలయంలో అందజేయా లని ఆయన అన్నారు. ఇంటికి సంబంధించిన వివరాలు. భార్య,భర్తల ఆధార్ కార్డులు. రేషన్ కార్డు. కులము. ఆదాయము. సర్టిఫికెట్ బ్యాంకు అకౌంట్ పాస్ బుక్. ప్రధానమంత్రి జనధన్ అకౌంట్ ఉందా లేదా? జిరాక్స్ కాఫీ. ఇవి అన్ని జిరాక్సులు అర్హత కలిగిన లబ్ధిదారులు త్వరగా ఆఫీస్ నందు చేయవలసిందిగా కోరారు.

తల్లీబిడ్డ యోగక్షేమాలు తెలుసుకున్న తులసిరెడ్డి

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల పట్టణంలో ఓ ప్రైవేటు ఆసు పత్రిలో తల్లి బిడ్డ యోగ క్షేమాలను ఏఐసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి తెలుసుకున్నారు. పులివెందులకు చెందిన సీనియర్ పాత్రి కేయులు జివి శేషారెడ్డి, రాజేశ్వరి దంపతుల కోడలు సాయి పావని ఇటీవల మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ నేపథ్యంలో శనివారం ఆయన ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లి తల్లిబిడ్డ ఆరోగ్య క్షేమసమాచారాన్ని తెలుసుకున్నారు. వైదికపరంగా బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ఆయన సలహాలు ఇచ్చారు. ఆయన వెంట అమర్‌నాథరెడ్డి, బొజ్జా వెంకటరామిరెడ్డి తదితరులు ఉన్నారు.

వ్యాసరచన పోటీలో ఉషాకిరణ్ విద్యార్థిని ప్రథమ బహుమతి

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లెలో భగవాన్ శ్రీసత్యసాయి బాబా జన్మదినాన్ని పురస్కరించుకుని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. శనివారం స్థానిక శ్రీషిర్డీసాయి ఆలయంలో ఏర్పాటు చేసిన ఈ పోటీల్లో ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని ఆంగ్లభాష వ్యాసరచన పోటీల్లో స్నేహిత ప్రతిభ కనబరచి ప్రథమ స్థానం సాధించింది. దీంతో సేవా సమితి కన్వీనర్ కె.సాయినాథ్, కన్వీనర్ పి.గోవర్ధన్ చేతుల మీదుగా విద్యార్థినికి బహుమతి ప్రదానం చేశారు. అలాగే మండల వ్యాప్తంగా పలు పాఠశాలల నుంచి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఉత్సాహం చూపారు. విజేతలకు బహుమతు లు అందజేశారు. సత్యసాయి సేవా సమితి కన్వీనర్ కె.సాయినాథ్ మాట్లాడుతూ భగవాన్ శ్రీసత్యసాయి బాబా 99వ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు వెల్లడించారు. అనంతరం పేదలకు వస్త్రాలను పంపిణీ చేశామన్నారు. నగర సంకీర్తన, సామూ హిక సత్యసాయి వ్రతాలను భక్తులు పాటించారని, దాదాపు 400 మంది భక్తులకు నారాయణ సేవ జరిగిందన్నారు.



వైసీపీపై బురదజల్లడమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి నప్ప టి నుండి వైఎస్ఆర్‌సిపి నాయ కులపై జగన్ మోహన్‌రెడ్డి పై, బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారని వైసిపి జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు శనివారం వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ. అభివృద్ధిని పక్కనపెట్టి గడిచిన 7 నెలల కాలాన్ని గ్లోబల్ ప్రచారం చేస్తూ వస్తుందని మండిపడ్డారు.పరిపాలన అప్పులు తప్ప ఏమీ లేదన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు. రాష్ట్రంలో డైవర్షన్ పొలిటిక్స్ తెరతీస్తూ అభివృద్ధిని పక్కన పెట్టి తిరుమల లడ్డు నుంచి సోషల్ మీడియా యాక్టివిస్టుల అరెస్టుల వరకూ డైవర్షన్ పొలిటిక్స్ చేస్తున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఇంట్లో కలహాల గురించి కొన్ని రోజులు తప్పుడు ప్రచారం చేసారన్నారు. ఇప్పుడేమో అదానీ ఒప్పందాలు అంటూ కొత్త కథలు అల్లుతున్నారన్నారు. అసలు అదానీ గ్రూప్ తో విద్యుత్ కొనుగోలు ఒప్పం దా లు ఆంధ్రప్రదేశ్ చేసుకొనే లేదన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు అ న్నీ తాత్కాలిక మైన పనులు చేస్తే..జగన్ దూరదృష్టితో రాష్ట్రం కోసం పని చేసారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిపాలన ఎలా ఉందంటే అన్నీ అమ్మేయడ మా... ప్రైవేటీకరణ చేయడమా అనే రీతిలో చంద్రబాబు పని చేస్తాడన్నారు. చంద్రబాబు తన హయాంలో సోలార్ పవర్ 5.50 పైసలతో 20 ఏళ్లకు ఒప్పందం చేసుకున్నాడన్నారు. జగన్ ప్రభుత్వంలో 2.30 పైసలతో సెకీతో ఒప్పందం చేసుకున్నామన్నారు. ఎవరు ఎక్కువ ఖర్చుతో కొనుగోలు చేసారో ప్రజలు గమనించాలన్నారు. ఇప్పటికైనా పరిపాల నపై దృష్టి పెట్టి ప్రజలకు మేలు చేయాలని తెలిపారు కార్యక్రమంలో పులి సునీల్ కుమార్ . బి హెచ్ ఇలియాస్ .త్యాగరాజు .రామకృష్ణ రెడ్డి .శ్రీరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయు జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయండి



విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ఆదివారం నాగార్జున మహిళ డిగ్రీ కళాశాల-కడప నందు జరిగే 78వ ఎస్టీయు జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని పోరుమామిళ్ల మండల అధ్యక్ష, ప్రధాన, ఆర్థిక కార్యదర్శులు పుల్లయ్య, జయరామిరెడ్డి, బాష తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యమ్. రఘునాథ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, కార్యవర్గ సభ్యులు హాజరవుతారని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుతం విద్యా రంగంలో ఉన్న సమస్యలు, ప్రాథమిక పాఠశాలలకు గొడ్డలి పెట్టుగా ఉన్న జీవో 117 రద్దు గురించి, పెండింగ్ డీఏ విడుదల, పీఆర్సీ ఆలస్యము అవుతున్న దృష్ట్యా ఐఆర్ ప్రకటించాలని, పని సర్దుబాటులో ఉన్న లోపాలు, మెడికల్ రియంబర్స్ మెంట్ తదితర సమస్యల గురించి చర్చించటం జరుగుతుంది. కావున మండలంలోని ఎస్టీయు నాయకులు, కార్యకర్తలు హాజరై కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సామాజిక సేవ స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వ విద్యాలయం జాతీయ సేవ పథకం యూనిట్-9 ప్రోగ్రాం ఆఫీసర్ డా. కె.శ్రీనివాసరావు ఆధ్వర్యం లో కడప - పులివెందు రోడ్డు ఇరువైపు ల ఉన్న ముళ్ళు చెట్లను - తొలగిం చారు. "స్వచ్ఛత హి సేవ కార్యక్రమం గా భాగంగ పరిసరాలను శుభ్రంగా ఉంచుతున్నామన్నారు. అందరం కలసి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు.

జి.ఎన్.ఎం సర్టిఫికెట్లు తనిఖీ

విశాలాంధ్ర-కడప : జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాల యంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే .నాగరాజు ఆధ్వర్యంలో శ్రీదేవి ఏ.వో కడప మరియు అన్నమ య్య జిల్లాలోని 21 నర్సింగ్ కాలేజీల లో జి.ఎన్.ఎం కోర్సు చేయుటకు విద్యార్థి విద్యార్థినుల యొక్క సర్టిఫికెట్స్ తనిఖీ చేయడం జరిగినది. 600 మందికి గాను 550 మంది హాజరైనా రు. ఈ కార్యక్రమంలో చంద్ర శేఖర్ సీనియర్ అసిస్టెంట్ పీఓడీటీటీ, చంద్ర సీనియర్ అసిస్టెంట్, నాగేంద్ర జూనియర్ అసిస్టెంట్ హాజరైనారు.

నేడు గ్రామోత్సవం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప నగరంలోని సి.పి. బ్రౌన్ లైబ్రరి సమీ పంలో ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జు న స్వామి దేవస్థానంలో అయ్యప్పస్వామి గ్రామోత్సవం ఈనెల 24వ తేదీన నిర్వహించనున్నట్లు సూర్య చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డా.ప్రభాకర్, ఆలయ ధర్మకర్త నాగిరెడ్డి, రమాదేవి,అర్చకులు రవవికుమార్ తెలిపారు. ఉదయం 10-00 గంటలకు గణపతి హోమం తదనంతరం అయ్యప్ప స్వామి నివేదన కార్యక్రమం తదుపరి తీర్థ ప్రసాద వినియోగం ఉంటుందన్నారు. అన్న దానం, కోలాటం ఉందన్నారు. భక్తులు హాజరు కావాలని కోరారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో కడప, అన్నమయ్య జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

కడపజిల్లా: కడప సిటీ, కమలాపురం, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, చక్రాయపేట, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, పెండ్లిమర్రి, బి.కోడూరు, పులివెందుల రూరల్, లింగాల, జమ్మల మడుగు రూరల్, దువ్వూరు, సింహాద్రిపురం.

అన్నమయ్యజిల్లా: రాయచోటి రూరల్, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేలు, రైల్వేకోడూరు రూరల్, చిన్నమండ్యం, కలకడ, కె.వి.పల్లి, కలికిరి, పిటియం, వాల్మీకిపురం, తంబళ్లపల్లి, కురబలకోట, మొలకలచెరువు, మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి.

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 9985589444